




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు



సంపుటి : 11 సంచిక : 351 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం ఆదివారం 24 ఆగస్టు 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :351 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SUN 24 AUGUST 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur




# ఈ ప్రపంచంలో ఏదీ వృథా కాదు

- ఆలోచనా విధానం మారితేనే స్వర్ణాంధ్ర సాధ్యమన్న సీఎం
- అక్టోబర్ 2 నాటికి మున్సిపాలిటీలలో చెత్త పూర్తి తొలగింపునకు హామీ
- గత ప్రభుత్వం చెత్తపై పన్ను వేసి, తొలగింపును గాలికొదిలేసిందని విమర్శ
- పెద్దాపురంలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తామని ప్రకటన
- సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేసి చూపామని వెల్లడి
- సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్లలాంటివని స్పష్టం



పెన్ పవర్ డెస్క్:రాష్ట్ర ప్రజల ఆలోచనా విధానంలో మార్పు వచ్చినప్పుడే స్వర్ణాంధ్ర నిర్మాణం సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. పరిశుభ్రమైన ఆలోచనలతోనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించగలమని ఆయన స్పష్టం చేశారు. శనివారం

వివరాలు 2లో..





## ఇండియా కూటమి అభ్యర్థికి చంద్రబాబు మద్దతిస్తారా?

- విశాఖ స్టీల్ ప్లాంట్‌పై కూటమి ప్రభుత్వం తన వైఖరి స్పష్టం చేయాలన్న బొత్స
- ఈ నెల 30న పవన్ కల్యాణ్ ఉక్కు పరిశ్రమపై మాట్లాడాలని డిమాండ్
- రాష్ట్రంలో అవినీతి, దౌర్జన్యాలు పెరిగిపోయాయని ఆరోపణ

పెన్ పవర్ డెస్క్:విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశం పై అధికార కూటమి ప్రభుత్వం తన వైఖరిని తక్షణమే వెల్లడించాలని వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ డిమాండ్

వివరాలు 2లో..

## అన్ని స్థాయిలలో అవినీతి పెరిగిపోవడమే ఈ దుస్థితికి కారణం

- టీడీపీ కూటమి ప్రభుత్వంపై వైఎస్ జగన్ తీవ్ర స్థాయిలో విమర్శలు
- 14 నెలల్లోనే రూ.1.86 లక్షల కోట్ల అప్పులు చేశారని ఆరోపణ
- తమ ఐదేళ్ల పాలనలో చేసిన అప్పులో ఇది 56 శాతమని వెల్లడి
- రాష్ట్ర సొంత రాబడుల వృద్ధి కేవలం 3.08 శాతానికే పరిమితమైందని వ్యాఖ్య
- జీఎస్టీ, అమ్మకం పన్ను వసూళ్లు కూడా గత ఏడాదితో పోలిస్తే తగ్గాయని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాలపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి

వివరాలు 2లో..



## 2026లో తమిళనాడులో చరిత్ర సృష్టిస్తాం

- మధురై సభను విజయవంతం చేసిన మద్దతుదారులకు విజయ్ కృతజ్ఞతలు
- విమర్శల్లోని మంచిని మాత్రమే స్వీకరించి ముందుకు సాగుతామని వెల్లడి
- విభజన శక్తులకు, కపట రాజకీయాలకు తమ పార్టీ వ్యతిరేకమని స్పష్టీకరణ
- 1967, 1977 నాటి చారిత్రక తీర్పు 2026లో పునరావృతమవుతుందని ధీమా
- పని మాత్రమే రాజకీయాల మాతృభాష అని కీలక వ్యాఖ్య

వివరాలు 2లో..

## అనిల్ అంబానీకి బిగుస్తున్న ఉచ్చు... రంగంలోకి దిగిన సీబీఐ



- ఎస్బీఐకి రూ.2,000 కోట్లకు పైగా మోసం కేసు
- ముంబైలోని పలు ప్రాంతాల్లో సీబీఐ సోదాలు
- ఇటీవలే అనిల్ అంబానీని విచారించిన ఈడీ
- ఆర్‌కామ్‌ను 'ఫ్రాడ్'గా ప్రకటించిన ఎస్బీఐ

పెన్ పవర్ డెస్క్: ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీకి కష్టాలు మరింత పెరుగుతున్నాయి. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణ ఎదుర్కొన్న కొన్ని రోజులకే, ఇప్పుడు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) రంగంలోకి దిగింది. రిలయన్స్ కమ్యూనికేషన్స్ (ఆర్‌కామ్), దాని ప్రమోటర్‌కు సంబంధించిన కార్యాలయాలపై శనివారం

వివరాలు 2లో..

## సైబర్ నేరగాళ్ల ఉచ్చుకి చిక్కిన మంత్రి నారాయణ అల్లుడు

- మంత్రి నారాయణ అల్లుడు పునీత్‌ను లక్ష్యంగా చేసుకున్న సైబర్ నేరగాళ్లు
- పునీత్ పేరుతో ఆయన కంపెనీ అకౌంటెంట్‌కు నకిలీ మెసేజ్
- అత్యవసరంగా రూ. 1.40 కోట్లు కావాలని సందేశం
- డబ్బు బదిలీ చేశాక మోసపోయినట్లు గుర్తించిన అకౌంటెంట్
- ఇద్దరిని అరెస్ట్ చేసిన పోలీసులు



పెన్ పవర్ డెస్క్:ఏపీ మంత్రి నారాయణ అల్లుడు పునీత్ కంపెనీని లక్ష్యంగా చేసు కుని, ఏకంగా రూ. 1.40 కోట్లు కాజేసిన కేటుగాళ్లను పోలీసులు అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లో నిందితులను అదుపులోకి

వివరాలు 2లో..

## దేశంలోనే రిచ్చెస్ట్ సీఎం చంద్రబాబు..

**ఏపీ ముఖ్యమంత్రి ఆస్తి ఎన్ని వందల కోట్లంటే..**



- ఏపీ ముఖ్యమంత్రి ఆస్తి 931 కోట్లు
- సెకండ్ ప్లేస్ లో అరుణాచల్ సీఎం
- ఫేమా ఖండు ఆస్తి రూ.332 కోట్లు
- దేశంలో ఈ ఇద్దరు సీఎంలు బిలియనీర్లు
- బెంగాల్ సీఎం మమత లీస్ట్
- ఆమె ఆస్తి కేవలం రూ.15 లక్షలే
- తాజా జాబితా విడుదల చేసిన ఏడీఆర్

పెన్ పవర్ డెస్క్: దేశంలోని అత్యంత సంపన్నుడైన ముఖ్యమంత్రిగా చంద్రబాబు నిలిచారు. ఆయన ఆస్తి రూ. 931 కోట్లని ఏడీఆర్ నివేదిక స్పష్టం చేసింది. అదే విధంగా చివరి స్థానంలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ఉన్నారు. ఆమె వద్ద

వివరాలు 2లో..

## అంతరిక్ష రంగంలో 'ప్రైవేట్'కు ప్రధాని మోదీ భారీ టార్గెట్

- రాబోయే ఐదేళ్లలో 5 యూనికార్న్‌లు సృష్టించాలని పిలుపు
- ప్రస్తుతం ఐదుగా ఉన్న రాకెట్ ప్రయోగాలను ఏటా 50కి పెంచాలని సూచన
- గత 11 ఏళ్ల సంస్కరణలతో 350 స్టార్టప్‌లు వచ్చాయన్న ప్రధాని
- సామాన్యుడి జీవితాన్ని స్పేస్ టెక్నాలజీ సులభతరం చేస్తోందని వెల్లడి
- త్వరలో గగన్‌యాన్, భారత సొంత స్పేస్ స్టేషన్ ఏర్పాటు లక్ష్యం



భారత అంతరిక్ష రంగంలో ప్రైవేట్ రంగం కీలక పాత్ర పోషించాలని, రాబోయే ఐదేళ్లలో కనీసం ఐదు యూనికార్న్‌లను సృష్టించాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ప్రస్తుతం ఏడాదికి ఐదుగా ఉన్న రాకెట్ ప్రయోగాల సంఖ్యను 50కి పెంచే దిశగా కృషి చేయాలని ఆయన సూచించారు. శనివారం 'జాతీయ అంతరిక్ష దినోత్సవం' సందర్భంగా ప్రధాని వర్చువల్ విధానంలో దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.గత 11 ఏళ్లలో అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన

వివరాలు 2లో..

## భవిష్యత్తులో పెరోల్ కోసం ఎవరికీ సిఫారసు చేయను.. నాకు ఇదో గుణపాఠం

- రౌడీషీటర్ శ్రీకాంత్ పెరోల్ కు సిఫారసు లెటర్ ఇచ్చిన కోటంరెడ్డి
- తన లేఖను తిరస్కరించిన 14 రోజుల తర్వాత పెరోల్ ఇచ్చారని వెల్లడి
- గతంలో వైసీపీ నేతలు కూడా అదే వ్యక్తికి సిఫారసు లేఖలు ఇచ్చారన్న కోటంరెడ్డి

పెన్ పవర్ డెస్క్:రౌడీషీటర్ శ్రీకాంత్ పెరోల్ వ్యవహా రంలో వైసీపీ తనపై ఉద్దేశపూ ర్వకంగా దుష్ప్రచారం చేస్తోందని నెల్లూరు టీడీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మండిపడ్డారు. ఈ వివాదం తనకు ఒక గుణపాఠం నేర్పిందని, భవిష్యత్తులో ఎవరికీ పెరోల్ కోసం సిఫారసు లేఖలు

వివరాలు 2లో..



## ఇది సహజంగా ఏర్పడిన కొరత కాదు... కూటమి నేతలు సృష్టిస్తున్న కృత్రిమ సంక్షోభం

- రాష్ట్రంలో యూరియా కొరత నెలకొందంటూ షర్మిల ఆరోపణలు
- బ్లాక్ మార్కెట్‌లో యూరియా బస్తా రూ. 500కు విక్రయిస్తున్నారని వెల్లడి
- రాష్ట్రానికి వచ్చిన యూరియా ఏమైందని ప్రభుత్వానికి ప్రశ్న
- రైతులకు వెంటనే యూరియా సరఫరా చేయాలని విజ్ఞప్తి

పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో రైతులు తీవ్ర యూరియా కొరత ఎదుర్కొం టున్నారంటూ ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఇది సహజంగా ఏర్పడిన కొరత కాదని,

వివరాలు 2లో..




## యోగి చేశాడా.. అమిత్ షా చేశాడా.. నేనెందుకు రాజీనామా చేయాలి?

- ప్రతిపక్ష ఎమ్మెల్యేల డిమాండ్ పై కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ఫైర్
- బీజేపీ మంత్రులు రాజీనామా చేయలేదేమని ప్రశ్న
- చిన్నస్వామి స్టేడియం తొక్కిసలాట ఘటనపై అసెంబ్లీలో రచ్చ



పెన్ పవర్ డెస్క్:బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో జరిగిన తొక్కిస లాట ఘటన అంశం కర్ణాటక అసెంబ్లీని కుదిపేసింది. ఈ ఏడాది జూన్ 4న జరిగిన ఈ దురదృష్టకర ఘటనలో పదకొండు మంది చనిపోయిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదానికి నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన పదవికి రాజీనామా చేయాలని ప్రతిపక్ష

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# ఫ్యాన్ స్పీడ్

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణపై వైసీపీ పోరుకుసిద్ధమవుతుంది. ఈ మేరకు కార్యాచరణ రూపొందించుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సెంటిమెంట్ గా ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ ను దశలవారీగా ప్రయివేటీకరణ చేయడానికి ప్రయత్నిస్తుందన్న కార్మిక సంఘాలకు వైసీపీ అండగా నిలవాలని నిర్ణయించింది. ఈ మేరకు మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఉత్తరాంధ్ర వైసీపీ నేతలు, విశాఖ కార్పొరేటర్లతో సమావేశమై భవిష్యత్ కార్యాచరణ ను రూపొందించేందుకు సిద్ధమయ్యారు. 32 మంది ప్రాణ త్యాగాలతో ఏర్పడిన విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడుకోవడానికి అన్ని రాజకీయ పార్టీలు తమ ఉద్యమంలో కలసి రావాలని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ పిలుపు నిచ్చారు.

**బలహీనంగా ఉండటంతో...**

ఉత్తరాంధ్రలో వైసీపీ బలహీనంగా ఉంది. గత ఎన్నికల్లో ఉత్తరాంధ్రలో వైసీపీని ప్రజలు ఆదరించలేదు. జిల్లాలకు జిల్లాలే తుడిచిపెట్టుకుపోయాయి. ఈ నేపథ్యంలో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణను తమ భుజానకెత్తుకునేందుకు ఫ్యాన్ పార్టీ సిద్ధమయింది. ఇప్పటికే నిన్న విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశంలో వైసీపీ కార్పొరేటర్లు వత్తిడి తెచ్చి విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా తీర్మానం చేసి రాష్ట్రప్రభుత్వానికి పంపారు. దాదాపు 32 డిపార్ట్ మెంట్లలో ఉద్యోగులను తొలగిస్తున్నందున పోరాటాన్ని ఉధృతం చేయాలని నిర్ణయించింది. దశలవారీగా ఈ పోరాటాన్ని ప్రారంభించాలని వైసీపీ నాయకత్వం కూడా నిర్ణయించింది.

**రాజకీయ పార్టీలతో కలిసి...**

వామపక్ష పార్టీలతో పాటు ఇతరగా కలసి వచ్చే రాజకీయ పార్టీలతో కలిసి ఉత్తరాంధ్రలోనే కాకుండా ఏపీ వ్యాప్తంగా ఉద్యమాన్ని విస్తరించాలన్న యోచనలో వైసీపీ ఉంది. ముందుగా స్థానిక నాయకత్వంతో కలసి పోరాటం చేయడంతో పాటు కార్మిక సంఘాలను అవసరమైతే ఢిల్లీకి తీసుకెళ్లి జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయాలని దాదాపుగా నిర్ణయించినట్లు తెలిసింది. అలాగే వైసీపీ అధినేత వైఎస్ జగన్ కూడా విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మిక సంఘాలకు మద్దతుగా త్వరలోనే విశాఖకు వచ్చేందుకు కూడా పార్టీ నిర్ణయించినట్లు సమాచారం. మొత్తం మీద ఉత్తరాంధ్రలో తిరిగి నిలదొక్కుకునేందుకు వైసీపీ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణను ఆయుధంగా మలుచుకుంటుంది. మరి ఈ ఉద్యమం వైసీపీకి ఎంత మేరకు లాభిస్తుందన్నది చూడాలి.

## అన్ని స్థాయిలలో అవినీతి పెరిగిపోవడమే ఈ దుస్థితికి కారణం

- మొదటి పేజీ తరువాయి

ఆందోళనకరంగా ఉందని, ఆదాయం తగ్గిపోయి అప్పులు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఆయన ఆరోపించారు. అన్ని స్థాయిలలో అవినీతి పెరిగిపోవడమే ఈ దుస్థితికి కారణమని ఆయన ఆరోపించారు. కాగ్ లెక్కల ఆధారంగా రాష్ట్ర ఆర్థిక దుస్థితిని వివరిస్తూ, టీడీపీ కూటమి ప్రభుత్వం కేవలం 14 నెలల కాలంలోనే రూ. 1,86,361 కోట్ల అప్పు చేసిందని జగన్ పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన మొత్తం అప్పులో ఇది 56 శాతానికి సమానమని ఆయన పోల్చి చెప్పారు. ఎన్నికల ముందు రాష్ట్ర ఆదాయాన్ని పెంచుతామని, అప్పులను తగ్గిస్తామని హామీ ఇచ్చిన టీడీపీ కూటమి, ఇప్పుడు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. అధికారం చేపట్టిన అనతికాలంలోనే ఇంత భారీగా అప్పులు చేయడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. రాష్ట్ర ఆదాయ వృద్ధి రేటుపై కూడా జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర సొంత రాబడుల (పన్ను, పన్నేతర) వృద్ధి కేవలం 3.08 శాతంగానే నమోదైందని తెలిపారు. దేశ జీడీపీ వృద్ధి 9.8 శాతంగా, కేంద్ర ప్రభుత్వ ఆదాయాల వృద్ధి 12.04 శాతంగా ఉన్నప్పుడు, రాష్ట్ర ఆదాయ వృద్ధి ఇంత తక్కువగా ఉండటం ఆర్థిక మందగమనానికి సూచిక అని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ 12.02 శాతం వృద్ధి చెందుతోందని ప్రభుత్వం చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని ఈ లెక్కలు చెబుతున్నాయన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) మొదటి నాలుగు నెలల్లో కూడా పరిస్థితి ఏమాత్రం మెరుగుపడలేదని జగన్ విమర్శించారు. వినియోగానికి సూచికలైన జీఎస్టీ, అమ్మకం పన్ను వసూళ్లు కూడా గత ఏడాదితో పోలిస్తే తగ్గాయని ఆయన వివరించారు. రాబడులు పడిపోవడం, అప్పులు ఖగోళ వేగంతో పెరగడం చూస్తుంటే, ప్రభుత్వం తన పాలనా విధానాలపై తీవ్రంగా పునరాలోచించుకోవాల్సిన అవసరం ఉందని జగన్ హితవు పలికారు.

## ఇది సహజంగా ఏర్పడిన కొరత కాదు... కూటమి నేతలు సృష్టిస్తున్న కృత్రిమ సంక్షోభం

- మొదటి పేజీ తరువాయి

అధికార పార్టీ నేతలు సృష్టిస్తున్న కృత్రిమ సంక్షోభమని ఆమె ఆరోపించారు. ఖరీఫ్ సీజన్‌లో ఎరువుల కోసం రైతులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం రూ. 266కు అమ్మాల్సిన యూరియా బస్తాను బహిరంగ మార్కెట్‌లో రూ. 500కు అమ్ముతున్నారని, దీని వెనుక పెద్ద దందా నడుస్తోందని ఆరోపించారు. రాష్ట్రానికి ఇప్పటికే 6.34 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కోటా చేరినట్లు ప్రభుత్వం చెబుతోందని, మరి ఆ నిల్వలు ఏమయ్యాయని ఆమె ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. రైతులకు అందాల్సిన యూరియాను అక్రమంగా గోదాములకు తరలించి, బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు అమ్ముకుంటున్నారని ఆమె దుయ్యబట్టారు.రైతులు తెల్లవారుజాము నుంచే కిలోమీటర్ల మేర క్యూలలో నిలబడినా ఎరువులు దొరకడం లేదని, రైతు సేవా కేంద్రాల వద్ద 'నో స్టాక్' బోర్డులు దర్శనమిస్తున్నాయని షర్మిల తెలిపారు. వ్యవసాయ, విజిలెన్స్ శాఖలు ఈ అక్రమ రవాణాను ఎందుకు అడ్డుకోవడం లేదని నిలదీశారు. కూటమి ప్రభుత్వానిది సాగుకు పెద్దపీట వేయడం కాదని, రైతు మెడపై కత్తిపీట పెట్టడమేనని ఆమె ఘాటుగా విమర్శించారు.ఈ యూరియా సంక్షోభంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి సమాధానం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. బ్లాక్ మార్కెట్ దందాను తక్షణమే అరికట్టి, ప్రైవేట్ వ్యాపారులపై విజిలెన్స్ దాడులు నిర్వహించాలని కోరారు. యూరియాను అక్రమంగా నిల్వ ఉంచిన వారిపై నిత్యావసర వస్తువుల చట్టం (%జుజ ాాఖ్%) కింద కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఖరీఫ్ సీజన్‌కు అదనంగా అవసరమైన 1.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను వెంటనే సొసైటీల ద్వారా రైతులకు సరఫరా చేసి ఆదుకోవాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## భవిష్యత్తులో పెరోల్ కోసం ఎవరికీ సిఫారసు చేయను.. నాకు ఇదో గుణపాఠం

- మొదటి పేజీ తరువాయి

ఇచ్చే ప్రసక్తే లేదని ఆయన ప్రకటించారు. నెల్లూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ అంశంపై పూర్తి వివరణ ఇచ్చారు.శ్రీకాంత్ తండ్రి, సోదరుడు తనను కలిసి అభ్యర్థించడంతో ఒక ప్రజాప్రతినిధిగా సిఫారసు లేఖ ఇచ్చానని కోటంరెడ్డి తెలిపారు. ఇలాంటి లేఖలు ఇవ్వడం సాధారణమేనని, తుది నిర్ణయం అధికారులే తీసుకుంటారని స్పష్టం చేశారు. "నేను ఇచ్చిన లేఖను అధికారులు జులై 16వ తేదీనే తిరస్కరిస్తూ సమాచారం పంపారు. ఆ తర్వాత 14 రోజులకు, అంటే జులై 30న శ్రీకాంత్‌కు పెరోల్ మంజూరు చేశారు. నా లేఖను తిరస్కరించిన తర్వాత పెరోల్ ఎలా వచ్చిందో విచారణ జరిపించాలి" అని ఆయన డిమాండ్ చేశారు. హోంమంత్రి ఈ విషయంపై విచారణ జరిపిస్తున్నామని చెప్పడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు.గతంలో వైసీపీ హయాంలో ఇదే శ్రీకాంత్‌కు అప్పటి ఎమ్మెల్యేలు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కిలివేటి సంజీవయ్య సిఫారసు లేఖలు ఇచ్చారని, వాటి ఆధారంగానే అప్పుడు పెరోల్ మంజూరైందని కోటంరెడ్డి గుర్తుచేశారు. "సిఫారసు లేఖలు ఇవ్వడమే నేరంగా చిత్రీకరిస్తున్న వైసీపీ నేతలు, వారు అధికారంలో ఉన్నప్పుడు శ్రీకాంత్‌ను ఎలా బయటకు తెచ్చారో సమాధానం చెప్పాలి. ఎమ్మెల్యేలు లేఖలు ఇవ్వడాన్ని నేను తప్పుపట్టను, కానీ ఇప్పుడు నాపై బురద చల్లడం సరికాదు" అని ఆయన అన్నారు. ప్రతి అంశమూ రాజకీయ జీవితంలో ఒక గుణపాఠమేనని, ఇకపై ఇలాంటి విషయాల్లో ఆచితూచి వ్యవహరిస్తానని ఆయన పేర్కొన్నారు.

# ఈ ప్రపంచంలో ఏదీ వృథా కాదు

- మొదటి పేజీ తరువాయి

కాకినాడ జిల్లా పెద్దాపురంలో నిర్వహించిన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' సభలో పాల్గొన్న ఆయన, ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ ప్రపంచంలో ఏదీ వృథా కాదని, చెత్త నుంచి కూడా సంపదను సృష్టించవచ్చని అన్నారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని సీఎం గుర్తుచేశారు. అపరిశుభ్రత కారణంగానే అంటువ్యాధులు ప్రబలుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. గత వైకాపా ప్రభుత్వం చెత్తపై పన్ను విధించిందే తప్ప, దానిని తొలగించే బాధ్యతను పూర్తిగా విస్మరించిందని ఆయన విమర్శించారు. "ప్రజారోగ్యాన్ని గత పాలకులు ఏమాత్రం పట్టించుకోలేదు. రాబోయే అక్టోబర్ 2వ తేదీ నాటికి రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలను చెత్త రహితంగా మారుస్తాం" అని చంద్రబాబు హామీ ఇచ్చారు. చెత్త నుంచి సంపద సృష్టించడంతో పాటు, ఈ-వేస్ట్‌ను రీసైక్లింగ్ చేసే విధానాలపై ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. ఈ సందర్భంగా పెద్దాపురంలో 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు.సంపద సృష్టించి, ప్రజల ఆదాయాన్ని పెంచడం తమ ప్రభుత్వానికి తెలుసని చంద్రబాబు అన్నారు. "అప్పులు చేసి సంక్షేమ పథకాలు అమలు చేస్తే అవి ఎక్కువ కాలం నిలవవు. సూపర్ సిక్స్ అసాధ్యమన్న వారి విమర్శలను తిప్పికొట్టి, దానిని సూపర్ హిట్‌గా మార్చాం" అని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అన్నదాత సుఖీభవ కింద రైతులకు నగదు జమ చేస్తోందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తోందని వివరించారు. రాష్ట్రంలోని 40 వేల హెయిర్ కటింగ్ సెలూన్లకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, పీ-4 కార్యక్రమం ద్వారా పేదరిక నిర్మూలనకు కృషి చేస్తున్నామని చెప్పారు.

"ప్రతి ఒక్కరి ఆదాయం పెరిగి, అందరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే నా ఆకాంక్ష" అని ముఖ్యమంత్రి తెలిపారు. సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేసుకుంటూ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేలా తమ ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## 2026లో తమిళనాడులో చరిత్ర సృష్టిస్తాం

తమిళనాడులో 2026 అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ చరిత్రాత్మక విజయం సాధించడం ఖాయమని తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత, ప్రముఖ నటుడు విజయ్ ధీమా వ్యక్తం చేశారు. 1967, 1977లలో ప్రజలు చారిత్రక తీర్పు ఇచ్చినట్టే, రాబోయే ఎన్నికల్లో ప్రజలు తమకు కూడా ఘన విజయాన్ని అందిస్తారని ఆయన అన్నారు. మధురైలో జరిగిన పార్టీ రెండో రాష్ట్రస్థాయి సమావేశం విజయవంతం కావడంపై ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. మధురై సభను చరిత్రలో ఒక కీలక మలుపుగా అభివర్ణించిన విజయ్, సభకు తరలివచ్చిన జనసందోహాన్ని చూసి తన హృదయం గర్వంతో, ఆనందంతో నిండిపోయిందని తెలిపారు. "సముద్రమంతా మధురైలో కలిసినట్టుగా ప్రజలు తరలివచ్చారు. ఇంతటి ప్రేమను పొందడానికి నేనేం తపస్సు చేశానో అర్థం కావడం లేదు. మీరంతా నా కుటుంబంగా దొరికినందుకు ఆ భగవంతుడికి, ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా" అని ఆయన భావోద్వేగంగా పేర్కొన్నారు. తమ రాజకీయాలు ఎల్లప్పుడూ విభజన శక్తులకు, ప్రభుత్వంలోని కపట నాటకాలకు వ్యతిరేకంగానే ఉంటాయని విజయ్ స్పష్టం చేశారు. "మా స్పష్టమైన, రాజీలేని వైఖరిని ప్రజలు మనస్ఫూర్తిగా స్వాగతించారు. ఇకపై ఎలాంటి సంకోచం లేకుండా ముందుకు సాగుతాం. ఎందుకంటే, పనే రాజకీయాల మాతృభాష" అని ఆయన

అన్నారు. తమపై వచ్చే విమర్శల నుంచి కేవలం మంచిని మాత్రమే స్వీకరించి, ప్రతికూలతలను చిరునవ్వుతో తిప్పికొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సమావేశం విజయవంతం కావడానికి అహర్నిశలు శ్రమించిన పార్టీ ఆఫీస్ బేరర్లు, కోఆర్డినేటర్లు, కార్యకర్తలకు విజయ్ ధన్యవాదాలు తెలిపారు. తమ రాజకీయాలు ప్రజాస్వామ్య విలువలు, నిజాయతీ పునాదులపై ప్రజా కేంద్రకంగానే సాగుతాయని ఆయన పునరుద్ఘాటించారు. స్వచ్ఛమైన, ప్రజల కోసం పనిచేసే రాజకీయ అధికారాన్ని సాధించి తీరుతామని విజయ్ విశ్వాసం వ్యక్తం చేశారు.

## సైబర్ నేరగాళ్ల ఉచ్చుకి చిక్కిన మంత్రి నారాయణ అల్లుడు

- మొదటి పేజీ తరువాయి

తీసుకు న్నట్లు అధికారులు వెల్లడించారు.వివరాల్లోకి వెళితే, మంత్రి నారాయణ అల్లుడు పునీత్ పేరుతో ఆయన కంపెనీ అకౌంటెంట్‌కు సైబర్ నేరగాళ్లు ఓ సందేశం పంపారు. అత్యవసరంగా డబ్బు అవసరమని, వెంటనే తాను చెప్పిన బ్యాంకు ఖాతాకు రూ. 1.40 కోట్లు బదిలీ చేయాలని ఆ మెసేజ్‌లో సూచించారు.ఆ సందేశం నిజంగా పునీత్ నుంచే వచ్చిందని భావించిన అకౌంటెంట్, ఏమాత్రం ఆలస్యం చేయకుండా వారు చెప్పిన ఖాతాకు డబ్బును బదిలీ చేశారు. అయితే, కొద్దిసేపటి తర్వాత తాను మోసపోయినట్లు గ్రహించిన అకౌంటెంట్, వెంటనే పోలీసులను ఆశ్రయించారు. అకౌంటెంట్ ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక ఆధారాలతో నిందితుల జాడను కనిపెట్టారు. ఈ మోసానికి పాల్పడింది ఉత్తరప్రదేశ్‌కు చెందిన సంజీవ్, అరవింద్ అనే ఇద్దరు వ్యక్తులుగా గుర్తించి, వారిని అరెస్ట్ చేసినట్లు అధికారులు తెలిపారు.

## అంతరిక్ష రంగంలో 'ప్రైవేట్'కు ప్రధాని మోదీ భారీ టార్గెట్

- మొదటి పేజీ తరువాయి

విజయాలను ప్రధాని కొనియాడారు. "భారత అంతరిక్ష ప్రయాణం మన శాస్త్రవేత్తల ప్రతిభ, నూతన ఆవిష్కరణలకు నిదర్శనం" అని ఆయన అన్నారు. ఒకప్పుడు నిబంధనలతో వెనుకబడిన అంతరిక్ష రంగానికి తమ ప్రభుత్వం ప్రైవేటు భాగస్వామ్యం కల్పించడం ఒక వరంగా మారిందని, ఇది వరుస విజయాలకు కారణమైందని మోదీ వివరించారు. ప్రభుత్వ సంస్కరణల ఫలితంగానే ఈ రంగంలో 350కి పైగా స్టార్టప్‌లు వచ్చాయని తెలిపారు. అంతరిక్ష సాంకేతికత ఇప్పుడు ప్రభుత్వ పరిపాలనలోనూ భాగమైందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. "పంటల బీమా పథకాల కోసం శాటిలైట్ ఆధారిత అంచనాలు, మత్స్యకారులకు ఉపగ్రహాల ద్వారా సమాచారం, విపత్తుల నిర్వహణ, పీఎం గతి శక్తి మాస్టర్ ప్లాన్‌లో జియోస్పేషియల్ డేటా వాడకం వంటివి సామాన్యుడి జీవితాన్ని సులభతరం చేస్తున్నాయి" అని ఆయన వివరించారు. భవిష్యత్ ప్రణాళికల గురించి మాట్లాడుతూ, శాస్త్రవేత్తల కృషితో త్వరలోనే భారత్ 'గగన్‌యాన్'

మిషన్‌ను ప్రయోగిస్తుందని, రాబోయే కాలంలో మన దేశం సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని (స్పేస్ స్టేషన్) కూడా నిర్మిస్తుందని మోదీ ధీమా వ్యక్తం చేశారు. అంతరిక్ష రంగంలో నూతన తరం సంస్కరణలను కొనసాగించేందుకు ప్రభుత్వానికి సంకల్పం ఉందని చెబుతూ, యువతకు అపార అవకాశాలు కల్పించే ఈ రంగం వృద్ధిలో పాలుపంచుకోవాలని ప్రైవేట్ సంస్థలను ప్రధాని ఆహ్వానించారు.

## అనిల్ అంబానీకి బిగుస్తున్న ఉచ్చు... రంగంలోకి దిగిన సీబీఐ

- మొదటి పేజీ తరువాయి

సీబీఐ అధికారులు దాడులు నిర్వహించారు.స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ)కు సుమారు రూ. 2,000 కోట్లకు పైగా నష్టం కలిగించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఓ రుణ మోసం కేసుకు సంబంధించి ఈ సోదాలు జరిగాయి. ముంబైలోని పలు ప్రాంతాల్లో ఏకకాలంలో ఈ దాడులు నిర్వహించినట్లు సీబీఐ వర్గాలు వెల్లడించాయి.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మార్గదర్శకాల ప్రకారం, జూన్ 13నే ఆర్‌కామ్, అనిల్ అంబానీ ఖాతాలను ఎస్బీఐ 'ఫ్రాడ్'గా వర్గీకరించింది. తీసుకున్న రుణాలను దుర్వినియోగం చేశారని, నిధులను పలు గ్రూప్ కంపెనీలకు అక్రమంగా మళ్లించారని బ్యాంకు గుర్తించింది. తాము జారీ చేసిన షోకాజ్ నోటీసులకు ఆర్‌కామ్ ఇచ్చిన సమాధానాలు సంతృప్తికరంగా లేవని ఎస్బీఐ స్పష్టం చేసింది. ఆర్బీఐ నిబంధనల ప్రకారం, ఒక ఖాతాను ఫ్రాడ్‌గా గుర్తించిన 21 రోజుల్లోగా దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేయాల్సి ఉంటుంది. ఇదిలా ఉండగా, కొన్ని రోజుల క్రితమే అనిల్ అంబానీని ఈడీ అధికారులు దాదాపు తొమ్మిది గంటల పాటు విచారించారు. సుమారు రూ. 17,000 కోట్ల రుణ మోసం కేసుకు సంబంధించి మనీలాండరింగ్ కోణంలో ఈ విచారణ జరిగింది. ఈ కేసులో తన ప్రమేయం ఏమీ లేదని, అన్ని ఆర్థిక నిర్ణయాలు కంపెనీ బోర్డు తీసుకుందని, తాను కేవలం సంతకాలు మాత్రమే చేశానని అంబానీ చెప్పినట్లు సమాచారం. ఈడీ దాడుల్లో కీలక పత్రాలు, హార్డ్ డ్రైవ్‌లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇప్పుడు సీబీఐ కూడా దాడులు చేయడంతో అనిల్ అంబానీ చుట్టూ ఉచ్చు మరింత బిగుసుకుంటోంది.

## ఇండియా కూటమి అభ్యర్థికి చంద్రబాబు మద్దతిస్తారా?

- మొదటి పేజీ తరువాయి

చేశారు. విశాఖలో ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కూటమి నేతలు విస్మరించారని తీవ్రంగా విమర్శించారు. స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించబోమని శాసనమండలిలో పవన్ కల్యాణ్, లోకేశ్ హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కానీ ఇప్పుడు 32 విభాగాలను ప్రైవేటు వ్యక్తులకు ఎందుకు అప్పగిస్తున్నారని ఆయన ప్రశ్నించారు.విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని నినదించిన నేతలు ఇప్పుడు మౌనంగా ఉండటం సరికాదన్నారు. ఈ నెల 30న విశాఖలో జరగనున్న జనసేన సమావేశంలో పవన్ కల్యాణ్ ఈ విషయంపై ప్రజలకు సమాధానం చెప్పాలని బొత్స డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ విశాఖ పర్యటనకు వచ్చినప్పుడు స్టీల్ ప్లాంట్ గురించి మాట్లాడకుండా, గిన్నిస్ బుక్ రికార్డులపై దృష్టి పెట్టారని ఎద్దేవా చేశారు. స్టీల్ ప్లాంట్ అంశాన్ని ప్రధాని దృష్టికి తీసుకెళ్లే బాధ్యత చంద్రబాబు, పవన్‌లకు లేదా? అని నిలదీశారు. ఉక్కు పరిశ్రమ పరిరక్షణ కోసం కార్మిక, ప్రజా సంఘాలను కలుపుకొని త్వరలోనే ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని, అవసరమైతే ప్రధాని వద్దకు కూడా వెళతామని స్పష్టం చేశారు.రాష్ట్రపతి ఎన్నికల విషయంలో వైసీపీ వైఖరిని వివరిస్తూ, సంఖ్యాబలం ఉన్నప్పుడు ఏకగ్రీవ ఎన్నికకు తాము ఎప్పుడూ మద్దతిచ్చామని తెలిపారు. ఇండియా కూటమి అభ్యర్థికి చంద్రబాబు మద్దతిస్తారా? అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన అన్ని రంగాల్లో విఫలమైందని బొత్స సత్యనారాయణ

ఆరోపించారు. మంత్రులు, ఎమ్మెల్యేలపై అవినీతి ఆరోపణలు వస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో దోపిడీలు, దౌర్జన్యాలు, భూ కబ్జాలు పెరిగిపోయాయని విమర్శించారు. అర్హులైన దివ్యాంగుల పెన్షన్లను తొలగిస్తున్నారని, వారి సమస్యలపై ప్రభుత్వం మానవత్వంతో స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 30లోగా దివ్యాంగుల సమస్యలు పరిష్కరించకపోతే, కలెక్టర్లను కలిసి పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## యోగి చేశాడా.. అమిత్ షా చేశాడా.. నేనెందుకు రాజీనామా చేయాలి?

- మొదటి పేజీ తరువాయి

బీజేపీ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ పై సిద్ధరామయ్య స్పందిస్తూ.. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇలాంటి ప్రమాదాలు జరిగినపుడు అక్కడి ముఖ్యమంత్రులు రాజీనామా చేయలేదేమని ప్రశ్నించారు.

ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో కుంభమేళా సందర్భంగా తొక్కిసలాట జరిగి 39 మంది చనిపోయారని గుర్తుచేస్తూ.. నైతిక బాధ్యత వహిస్తూ యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఎందుకు రాజీనామా చేయలేదని నిలదీశారు. 2008లో హిమాచల్ ప్రదేశ్ లోని నైనా దేవీ ఆలయంలో తొక్కిసలాట జరిగి 162 మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారని, అప్పుడు కూడా ఆ రాష్ట్రాన్ని పాలించిన బీజేపీ సీఎం ప్రేమ్ కుమార్ ధుమాల్ కూడా రాజీనామా చేయలేదని గుర్తుచేశారు.

2008 సెప్టెంబర్ 30న రాజస్థాన్ లోని జోధ్ పూర్ చాముండి దేవీ ఆలయంలో తొక్కిసలాట జరిగి 250 మంది చనిపోయారని, అప్పుడు సీఎం పదవిలో ఉన్న బీజేపీ నేత వసుంధరా రాజే కూడా రాజీనామా చేయలేదని గుర్తుచేశారు. 2022లో ఐపీఎల్ టైటిల్ గెల్చుకున్న గుజరాత్ టైటాన్ జట్టు కరోనా వ్యాప్తి పీక్ స్టేజీలో ఉన్న సమయంలోనూ విజయోత్సవాలు జరుపుకుందని, అందులో సాక్షాత్తూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా కుటుంబం, గుజరాత్ సీఎం భూపేంద్ర పాటిల్ కూడా పాల్గొన్నారని చెప్పారు. ఓవైపు మహమ్మారి వేగంగా వ్యాపిస్తున్న సమయంలో విజయోత్సవాల పేరుతో భారీగా జనం గుమిగూడినా ఎవరూ నైతిక బాధ్యత వహించలేదని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య తీవ్రంగా మండిపడ్డారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎంతటి ఘోరం జరిగినా ఎవరూ నైతిక బాధ్యత వహించరు, బీజేపీ సీఎంలు, మంత్రులు రాజీనామా చేయరు కానీ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు మాత్రం రాజీనామా చేయాలని అదే బీజేపీ నేతలు డిమాండ్ చేస్తారంటూ సిద్ధరామయ్య ఎద్దేవా చేశారు.

## దేశంలోనే రిచ్చెస్ట్ సీఎం చంద్రబాబు..

- మొదటి పేజీ తరువాయి


కేవలం రూ. 15 లక్షల ఆస్తి మాత్రమే ఉన్నట్టు నివేదిక తేల్చింది. డిసెంబర్ 2024 తర్వాత జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు, ఉప ఎన్నికల తర్వాత రూపొందించిన అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ తాజాగా నివేదిక ఇచ్చింది. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు సీఎంలు దాఖలు చేసిన అఫిడవిట్‌లలో పేర్కొన్న డేటా ఆధారంగా ఈ జాబితా రూపొందించినట్టు స్పష్టం చేసింది.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు కూడా రూ.931 కోట్లకు పైగా ఆస్తులతో అగ్రస్థానంలో కొనసాగుతున్నారు, అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన పెమా ఖండు (రూ.332 కోట్లు) తర్వాతి స్థానంలో ఉన్నారు. ఈ ఇద్దరు మాత్రమే జాబితాలో బిలియనీర్లు. నివేదిక ప్రకారం, బెనర్జీ రూ.15 లక్షల ఆస్తులు ప్రకటించగా, జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా రూ.55 లక్షల ఆస్తులు కలిగి ఉన్నారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ రూ.1 కోటి కన్నా కొంచెం ఎక్కువ ఆస్తులతో చివరి నుంచి మూడో స్థానంలో ఉన్నారు. ఇదిలా ఉండగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆస్తి విలువ 30.10 కోట్లు అని ఏడీఆర్ నివేదిక పేర్కొంది.

**బెంగాల్ సీఎంకు ఇల్లు లేదు**

ఎన్నికల అఫిడవిట్ ప్రకారం పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి ఎలాంటి ఇల్లు, భూమి లేదు. 2020-21లో మమతా బెనర్జీ దాఖలు చేసిన ఆదాయపు పన్నురిటర్న్ , రూ. 15.4 లక్షలు. 2016 అసెంబ్లీ ఎన్నికల సమయంలో, ఆమె ఆస్తుల విలువ 30.40 లక్షలు.

ఆమె అఫిడవిట్‌లో తన వద్ద "చేతిలో నగదు" రూ. 69,255 అని, తన బ్యాంకు బ్యాలెన్స్ 13.5 లక్షలు ఉందని చెప్పారు. ఎన్నికల ఖర్చు ఖాతాలో1.50 లక్షలున్నట్టు పేర్కొన్నారు. 2019%-%20 సంవత్సరానికి గాను ఆమె పన్ను మినహాయింపు ద్వారా 1.8 లక్షలుగా చూపించారు. తన వద్ద 43,837 రూపాయల విలువైన 9 గ్రాముల బంగారం కూడా ఉందని వెల్లడించారు.



శ్రీ కోదండరామాలయంలో వైభవంగా సహస్ర కలశాభిషేకం, హనుమంత వాహనసేవ

పెన్ పవర్
వై.ఎస్.ఆర్. కడప
అన్నమయ్య జిల్లా





## స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో

# అందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, పెన్ పవర్ ఆగస్టు, 23 :** స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం ద్వారా స్వర్ణాంధ్ర సాధనకు ప్రజలందరూ భాగస్వాములై పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ ఆవరణంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని, కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. ఆరోగ్యకరమైన జీవన విధానం, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలన్నారు. జిల్లాస్థాయి నుంచి మండల, గ్రామ స్థాయి వరకు నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో అవగాహన కలుగుతుందన్నారు. ఈ విషయంలో ప్రజా భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. రోజువారీ అవసరాల కోసం ప్లాస్టిక్ కవర్ల స్థానంలో కాటన్ బ్యాగులు ఉపయోగించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఒకసారి ఉపయోగించి పడేసే ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా నిషేదించాలన్నారు. పరిశుభ్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు. స్వచ్ఛ కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించడం ద్వారా జిల్లా శుభ్రంగా ఉంటుందన్నారు. అదే విధంగా అధిక వర్షాల కారణంగా నీటి నిల్వలు ఉండడం వల్ల డయేరియా ప్రబలకుండా విస్తృత చర్యలు పాటిస్తూ ప్రతి శుక్రవారం రోజున డ్రైడే పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం కలెక్టరేట్‌లో విస్తృతంగా శ్రమదానం కార్యక్రమం నిర్వహించి పిచ్చిమొక్కలు, చెత్త వ్యర్థాలను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తొలగించారు. అదే విధంగా స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణాలపై దృష్టి పెట్టాలి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి





**అనంతపురం, పెన్ పవర్ ఆగస్టు 23 :** ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు. శనివారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో హౌసింగ్ శాఖ పరిధిలో హౌసింగ్ అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డు అమినిటీ సెక్రటరీలతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి మీరు ఇల్లు నిర్మించిన స్టేజి వరకు మీకు బిల్లులు త్వరగా అందుతున్నాయా లేదా, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు/వార్డ్ అమినిటీ సెక్రటరీలు మీకు అందుబాటులో ఉండి గృహ నిర్మాణం సమయంలో సహాయ సహకారాలు అందించుచున్నారా, ఇంటి బిల్లుల మంజూరులో అధికారులు మీకు ఏమైనా ఇబ్బంది పెట్టుచున్నారా అంటూ కాల్స్ ద్వారా ఫీడ్బ్యాక్ తీసుకోవడం జరుగుతోందన్నారు. లబ్ధిదారులతో మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు/వార్డ్ అమినిటీ సెక్రటరీలకు సూచించారు. అధికారుల ప్రవర్తన సక్రమంగా ఉండాలని, హౌసింగ్ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని, కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. హౌసింగ్ పిడి నుంచి డిఈ, ఏఈలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు/వార్డ్ అమినిటీ సెక్రటరీలు ఐడి కార్డులు ధరించాలని, దీనిని అలవాటు చేసుకోవాలన్నారు. పిల్ల నిర్మాణాల్లో ఏమైనా సమస్యలు ఉంటే హౌసింగ్ పీడీ దృష్టికి తీసుకురావాలని, హౌసింగ్ పీడీ ఆ సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ పిడి శైలజ, డిఈ విజయ భాస్కరరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు/వార్డ్ అమినిటీ సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం : ఆర్డీఓ కేశవ నాయుడు



**అనంతపురం, పెన్ పవర్ ఆగస్టు 23 :** అనంతపురం ఆర్డీవో కార్యాలయంలో శనివారం ఆర్డీఓ కేశవ నాయుడు అధ్యక్షతన గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం డివిజనల్ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ అర్హత లేని డాక్టర్లు వైద్యం అందించడం ద్వారా కూడా మరణాలు జరగడానికి కారణం అవుతున్నారని, అలాంటి వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వీరిపై సరైన శిక్షలు వేయాలని, హాస్పిటల్స్ పర్యవేక్షణ కూడా సంబంధిత అధికారులు చేయాలని ఇంకెప్పుడు మరణాలు జరగకుండా చూడాలని కోరారు. అదేవిధంగా గుట్టుచప్పుడు కాకుండా బాల్య వివాహాలు జరుగుతున్నాయని, వీటిని అరికట్టాలని సూచించారు. బాల్య వివాహాలు చేయడం వల్ల టీనేజ్ ప్రెగ్నెన్సీలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని కూడా అరికట్టాలంటే గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న టీనేజ్ ప్రెగ్నెన్సీ ఉన్న తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు చేయాలని, తద్వారా తల్లిదండ్రులు చైతన్యవంతులు అవుతారన్నారు. డ్రగ్ ఇన్స్పెక్టర్ మాధవి మాట్లాడుతూ అర్హత గల గైనకాలజిస్ట్ వ్రాసిన ప్రిస్క్రిప్షన్ ప్రకారం వారికి మాత్రం డ్రగ్స్ ఇవ్వాలని, అలా కాకుండా అడిగిన వారికి అందరికీ మందులు ఇచ్చినచో అట్టి మెడికల్ స్టోర్ యాజమాన్యముపై వైద్య శాఖ అధికారులు చర్యలు తీసుకుంటారాని హెచ్చరించారు. అదేవిధంగా ఎన్జీవో ప్రెసిడెంట్ భానుజ బాల్య వివాహ రహిత భారతదేశం, మరియు, ఆడపిల్లగా నాకు బతికే హక్కు ఉంది అనే గోడ పత్రికలను ఆర్డీఓ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజనల్ పోలీస్, సి.రుసేంద్ర బాబు, ఏపీపి తరపున ఎం.నాగేశ్వరి, ఆర్డిటి మెడికల్ డైరెక్టర్ డా.దుర్గేష్, పీడియాట్రిక్స్ హెచ్వోడి, డాక్టర్ రవికుమార్, గైనకాలజిస్ట్ హెచ్ఓడి, డాక్టర్, ప్రతిభా స్రవంతి, పెత్తలాజిస్ట్ హెచ్ఓడి, డాక్టర్, దీప్తి, ఎన్జీవో&ఒడ్స్ సి.బానుజ, డ్రగ్స్ ఇన్స్పెక్టర్, జి.మాధవి. యల్సిపిఓ సంధ్యారాణి, డెమో ఎం.త్యాగరాజ్, వెంకటేష్, కిరణ్ కుమార్, మానిటరింగ్ కన్సలెంట్ఆశరాణి, పాల్గొన్నారు.





## ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలు

### రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం.శ్రీనివాసులు

### చవితి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహిద్దాం : డిఎస్పి సాయినాథ్



**చిత్తూరు, పెన్ పవర్ ఆగస్టు 23 :** ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించుకోవాలని చిత్తూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం.శ్రీనివాసులు తెలిపారు. శనివారం రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో చిత్తూరు రెవెన్యూ డివిజనల్ అధికారి అధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాల నిర్వహణపై పోలీస్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారి మాట్లాడుతూ పట్టణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతి భద్రతలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించుకోవాలని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు. అలాగే ఈ ఉత్సవాలను అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసే ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా సజావుగా జరిగేలా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వినాయక విగ్రహాల నిమర్జనం కట్టమంచి చెరువు నందు మాత్రమే చేయవలసి ఉంటుందని, చెరువు వద్ద సరిపడా బారికేట్లు, ఫోకస్ లైట్లు ఏర్పాటు చేయాల్సినదిగా, భక్తులకు త్రాగు నీరు సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెద్ద క్రేన్లను ఏర్పాటు చేయాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలందరూ ఎంతో సంతోషముగా వినాయక చవితి జరుపుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ గత సంవత్సరం వినాయకుని ఉత్సవాలు ప్రశాంతంగా జరిగిందని, అలాగే ఈసారి కూడా ఏ చిన్న సంఘటన కూడా జరగకుండా ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. నిమజ్జనం మార్గంలో కరెంట్ వైర్లు కేబుల్ వైర్లు అడ్డు రాకుండా ఏపీ ఎస్ పిడి సి ఎల్ అధికారులను చర్యలు తీసుకోవాలన్నారు. వినాయకుని ఉత్సవాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు చేయాల్సిన ఏర్పాట్లు నిమజ్జనం సందర్భంగా మూడవరోజు, ఐదవరోజు, తొమ్మిదవ రోజు, మరియు 11వ రోజులలో విగ్రహాలను వీటిలో నిమజ్జనం చేసేటప్పుడు పాటించాల్సిన భద్రతా చర్యలు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో, గణేష్ ఉత్సవ్ కమిటీ సభ్యులతో చర్చించారు. ఈ సమావేశంలో వన్ టౌన్ సిఐ మహేశ్వర్, టూ టౌన్ సిఐ నెట్టి కంటయ్య, అడిషనల్ డీఎంఅండ్ హెచ్ ఓ వెంకట ప్రసాద్, అగ్నిమాపక శాఖ అధికారి కరుణాకరణ్, ఏపీఎస్ఆర్టీసీ అధికారి రూపశ్రీ, ఏపీ ఎస్పీడీసీఎల్ డిప్యూటీ ఈఈ ఏవి ఎస్ ఎస్ ప్రసాద్, మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ లోకేష్, పోలీస్ అధికారులు, కమిటీ సభ్యులు రామభద్ర, హరి, జయచంద్ర, తోటపాల్యం వెంకటేష్, సునీల్, గోకుల్ యాదవ్, మధు, చైత్రేష్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ త్వరితగతిన నమోదు

### - జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, పెన్ పవర్ ఆగస్టు, 23 :** వివిధ శాఖలకు పురోగతికి సంబంధించిన కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్‌ను త్వరితగతిన నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖలకు సంబంధించిన కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్, ఆర్టిజిఎస్ లెన్స్ పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా శాఖల పురోగతి కోసం కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ను కేటాయించడం జరిగిందన్నారు. సదరు ఇండికేటర్స్ ఆధారంగా శాఖల పురోగతిపై ఉన్నతాధికారుల సమీక్ష నిర్వహించడం జరుగుతోందన్నారు.

జిల్లా అధికారులు వాటిపై ప్రత్యేక దృష్టి సారించి సరైనా వివరాలను అప్లోడ్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అదే విధంగా ఆర్టిజిఎస్ లెన్స్ సైట్‌లో ఎప్పటికప్పుడు వివరాలను నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఓ వేణుగోపాల్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## గ్రామ, పరిసరాల, పరిశుభ్రత మనందరి బాధ్యత

### - జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు,పెన్ పవర్ ఆగస్టు 23 :** గ్రామాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నాగలాపురం గ్రామ శివార్ల నుండి సుంకులమ్మ దేవాలయం వరకు "వర్షాకాల పరిశుభ్రత" అనే థీమ్ తో నిర్వహించిన ర్యాలీలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం సుంకులమ్మ దేవాలయం ప్రాంగణంలో మొక్కలు నాటి, అక్కడే ఏర్పాటు చేసిన సభలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమంలో భాగంగా ఆగస్టు మాసంలో" వర్షాకాల పరిశుభ్రత థీమ్‌తో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. వర్షాకాలంలో డ్రెయిన్లు, కుంటలు, గుంతలు, అలాగే వాడి పడేసిన టైర్స్‌లో దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందన్నారు.. వీటిని నివారించాలంటే ఖచ్చితంగా ఎప్పటికప్పుడు నీటిని తొలగించి, స్ప్రేయింగ్, ఫాగింగ్ చేయడం, ఆయిల్ బాల్స్ వేయడం వంటి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

అలాగే గ్రామాల్లో ప్రతిరోజూ ఇంటింటి నుండి చెత్త సేకరణ, డ్రైన్స్ క్లీన్ చేసుకోవడం లాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో పరిశుభ్రతకు సంబంధించి ఎన్ని కార్యక్రమాలు చేసినప్పటికీ కూడా ప్రజలు కూడా తమ వంతు సహకారం అందించాలన్నారు.. అప్పుడే గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయన్నారు. తమ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు సామాజిక పరిశుభ్రత పాటించడం మనందరి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాల పరిశుభ్రత కు అధికార యంత్రాంగం, ప్రజలు సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజలందరూ మీ చుట్టుపక్కల ఇళ్ళు, వీధులన్నీ కూడా శుభ్రంగా ఉండేలా సహకరించాలన్నారు. పారిశుధ్య కార్మికులు ఉదయం పూట రోడ్డు శుభ్రం చేస్తారని, అయితే టీ, కాఫీలు తాగి ఎక్కడ అంటే అక్కడ కప్ లు పడి వేయడం ద్వారా మరల చెత్త చెదారంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారుతాయన్నారు. అందు వల్ల ప్రజలు వీధుల్లో చెత్తను డస్ట్ బిన్‌లలో వేయాలన్నారు. అలాగే ఇళ్ళలో కూడా డస్ట్ బిన్ లు ఏర్పాటు చేసుకొని, చెత్తను అందులో వేసి, పారిశుధ్య కార్మికులు వచ్చినపుడు ఇవ్వాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు. ప్రతి 15 రోజులకు వాటర్ ట్యాంక్‌లు శుభ్రం చేసి క్లోరినేషన్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు, పంచాయితీ కార్యదర్శులు ఈ అంశంపై పర్యవేక్షణ చేయాలన్నారు. ఇంటింటి చెత్త సేకరణలో నాగులాపురం గ్రామ పంచాయతీ 80 శాతం ప్రజల నుండి సానుకూల స్పందన పొందినందుకు కలెక్టర్ పంచాయతీ సిబ్బందికి అభినందనలు తెలియచేశారు. ఇదే విధంగా కొనసాగించాలని కలెక్టర్ పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. గ్రామంలో ఎక్కడైనా సిసి రోడ్లు లేకపోతే ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని, స్ట్రీట్ లైట్స్ ఎక్కడైనా లేకుంటే వేయించాలని, త్రాగునీటి సమస్య ఏమైనా ఉంటే పరిష్కరించాలని, కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తొలుత జెడ్పీహెచ్ఎస్, పెంచికలపాడు విద్యార్థులకు శుభ్రత ఏ విధంగా పాటించాలి అనే అంశంపై అవగాహన కల్పించారు. కార్యక్రమం అనంతరం క్లాప్ మిత్రలకు కలెక్టర్ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి మరియు హౌసింగ్ పిడి చిరంజీవి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, సర్పంచ్ నాయోమి, ఎంపిడిఓ మధులత, తహసీల్దార్ వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# “మహిళా జైలు ఆకస్మిక తనిఖీ”



**కర్నూలు పెన్ పవర్ ఆగస్టు 23 :** 23-08-2025 వ తేదిన కర్నూలు,జిల్లా న్యాయ సేవాది కార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి మహిళ కారాగారమును ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా జైలు లలో ఉన్న ఖైదీలు సత్ప్రవర్తనతో శిక్షను పూర్తి చేయాలని కోరారు.ఖైధి లకు ఎవరికైనా న్యాయవాదులు లేకుంటే ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని తెలిపారు. 70 ఏళ్ళు వయస్సు పై బడిన ఖైధిలకు, అనారోగ్యంతో బాధ పడే వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తామని,బెయిల్ మంజూరు అయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. ఖైధి లకు అందించే ఆహారాన్ని,రేషన్ ను వారి ఆరోగ్యం గురించి తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. ఖైధి లను కోర్ట్ వాయిదా లకు కచ్చితంగా హాజరు చెయ్యాలని ఆదేశించారు. ఖైధిలకు జైలు అధికారుల నుంచి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని మహిళా ఖైదిలను అడిగి తెలుసు కొన్నారు. ఈ కార్యక్రమంలో జైలు అధికారులు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ న్యాయ వాది సులోచన, ఖైదీలు పాల్గొన్నారు.





**గూడూరు మండలం నాగలాపురంగ్రామంలో సుంకులమ్మ దేవాలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా.**





అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ మీటింగ్ హాల్లో “ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు” జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ.

# హెచ్.ఐ.వి/ఎయిడ్స్‌పై అవగాహన కొరకు క్విజ్ పోటీల నిర్వహణ






**అనంతపురం, పెన్ పవర్ ఆగస్టు 23 :** ఆంధ్ర ప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు విద్యార్థుల్లో హెచ్ఐవి/ ఎయిడ్స్, సుఖ వ్యాధులు, కౌమార ఆరోగ్యం పట్ల అవగాహన మరియు డ్రగ్స్ వాడకం వల్ల జరిగే అనర్థాల పట్ల అవగాహన కల్పించేందుకు ఉద్దేశించిన జిల్లాస్థాయి రెడ్ రిబ్బన్ క్విజ్ పోటీలను అనంతపురం పట్టణం ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కాలేజ్ నందు ఈరోజు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా ఒకేషనల్ ఎడ్యుకేషనల్ అధికారి (DVEO) ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి (RIO) వెంకటరమణ నాయక్, జిల్లా లెప్రసి, ఎయిడ్స్ మరియు క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్, ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ గురు ప్రసాద్, RRC నోడల్ అధికారి ఉషా కుమారి, ఎయిడ్స్ నియంత్రణ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ వెంకట రత్నం, సూపర్వైజర్ రమణ, మురళి, RIDS PU ప్రాజెక్ట్ మేనేజర్ నరేష్ బాబు, శివారెడ్డి, విశ్వనాథ్, జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్లు, లెక్చరర్లు పాల్గొన్నారు.

**జిల్లా స్థాయి క్విజ్ విజేతల వివరాలు :** మొదటి బహుమతి: ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆత్మకూరు విద్యార్థులు కె. హేమంత్, సి. చరణ్ తేజ.

రెండవ బహుమతి : ప్రభుత్వ జూనియర్ కళాశాల, తాడిపత్రి విద్యార్థులు డి. గౌసియ, జి. సిద్ధిభాషా వలి.

మూడవ బహుమతి: ప్రభుత్వ జూనియర్ కళాశాల, రాయదుర్గం విద్యార్థులు పి. మౌనిక, పి.ధరణి విజయం సాధించారు. మొదటి రెండు స్థానాలలో నిలచిన విద్యార్థులు ఈ నెల 26వ తేదినాడు విజయవాడ KL యూనివర్సిటీ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని జిల్లా లేప్రసి, ఎయిడ్స్ మరియు క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్, DVEO వెంకట రమణ నాయక్ తెలిపారు. విజేతలకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు.

## కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

**- ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**

**అనంతపురం,పెన్ పవర్ ఆగస్టు 23 :** మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈనెల 25వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు.

# ఎస్సీ మరియు ఎస్టీ చట్టంపై అవగాహన




**కర్నూలు పెన్ పవర్ ఆగస్టు 23 :** యస్‌సి మరియు యస్‌టి చట్టంపై అవగాహన సదస్సు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి. కబర్థి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి బి .లీలా వెంకట శేషాద్రి గారి సూచనల మేరకు బి. క్యాంపు నందు గల ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రధాన అధ్యాపకుడు డాక్టర్ ఎస్. నాగస్వామి నాయక్ గారి అధ్యక్షతన పి.సి.ఆర్ చట్టం, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ లపై అవగాహన కార్యక్రమాన్ని ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో నిర్వహించారు . ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ అడ్వకేట్ సులోచన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిందని, ఎస్సీ ,ఎస్టీల హక్కులను కాపాడడంలో ప్రభుత్వ యంత్రాంగం, పోలీసు శాఖ ,ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు తమ వంతు బాధ్యత వహించాల్సిన అవసరం ఉందన్నారు. లీగల్ సర్వీసెస్ యూనిట్ సభ్యులు లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ యాక్ట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాలపై అవగాహన కల్పించడం మనందరి బాధ్యత అన్నారు.

కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. నాగస్వామి నాయక్ మాట్లాడుతూ కళాశాలలో అందరూ కలిసిమెలిసి ఉండాలని కులం పేరుతో దూషించడం అలాంటివి చేయరాదని సూచించారు. అనంతరం గవర్నమెంట్ విశ్రాంత ఉద్యోగుల సంఘము జిల్లా ప్రెసిడెంట్ మురళి శంకరప్ప ఎస్సి /ఎస్టీ యాక్ట్ ఉపయోగించు కొని తమను ఎలా కాపాడు కోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రామకృష్ణ,విజయశేఖర్, సోమేశ్, జబీన్ అక్తర్, ఉల్గోజిరావు, చిన్న మల్లేశ్వరుడు, శ్రీధర్ తదితరులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్‌పైన అవగాహన కల్పించారు.



# వేగవంతంగా ఇళ్లను నిర్మించుకునేలా లబ్ధిదారులను మోటివేట్ చేయాలి

**- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు, పెన్ పవర్ ఆగస్టు 23 :** వేగవంతంగా ఇళ్లను నిర్మించుకునేలా లబ్ధిదారులను మోటివేట్ చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఎంపిడిఓ, హౌసింగ్ ఏఈ లను ఆదేశించారు. శనివారం గూడూరు మండలం నాగలాపురం గ్రామంలో ఉన్న హౌసింగ్ లేఔట్‌ను పరిశీలించి, లబ్ధిదారులతో జిల్లా కలెక్టర్ సంభాషించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హౌసింగ్ లేఅవుట్‌ను పరిశీలిస్తూ జయలక్ష్మి, శివయ్య అనే లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇళ్ళు వేగంగా నిర్మించుకోవాలని, అవసరం ఐతే బ్యాంక్ లతో మాట్లాడి రుణాలు ఇప్పించే విధంగా కూడా అధికారులు తగిన చర్యలు తీసుకుంటారని కలెక్టర్ తెలిపారు. ఇళ్ల నిర్మాణాల పనులలో పురోగతి తీసుకొని వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హౌసింగ్ ఇంజనీర్, ఎంపిడిఓ లను ఆదేశించారు... లేఔట్‌లో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద రోడ్లు వేయించే విధంగా ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీర్‌ను ఆదేశించారు. అదే విధంగా త్రాగు నీటికి సంబంధించిన పైప్ లైన్ ప్రతిపాదనలు కూడా సిద్ధం చేయాలని కలెక్టర్ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారిని ఆదేశించారు. అక్కడే ఇళ్ళ నిర్మాణం పూర్తయిన లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారితో మాట్లాడారు.. ఇళ్ళు నిర్మాణం పూర్తి చేసుకున్నందుకు కలెక్టర్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి మరియు హౌసింగ్ పిడి చిరంజీవి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, సర్పంచ్ నాయోమి, ఎంపిడిఓ మధులత, తహసిల్దార్ వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..

## సుఖాలు మనకు ఆనందాన్ని ఇస్తే,

# దుఃఖాలు, కష్టాలు ఏమి చేస్తాయి? : డాక్టర్ సునీత

**కడప పెన్ పవర్ఆగస్టు 23 :**

రెండు చిన్న కథలు



మహారాజైన దశరథుడు సంతానం కలగలేదని చాలా బాధపడుతూ ఉండేవాడు. అయితే ఆ సమయంలో అతనికి శ్రవణుని తండ్రి ఇచ్చిన శాపం కొంత ప్రోత్సాహం అందించి, నిరాశకు లోనుకాకుండా చేసింది.దశరథుడు కలత చెందినప్పుడల్లా, అతనికి శ్రవణుని తండ్రి ఇచ్చిన శాపం గుర్తుకు వస్తుండేది (కాళిదాసు ‘రఘువంశం’లో ఈ విషయాన్ని వివరించాడు). శ్రవణుని తండ్రి, “నేను నా కొడుకు కోసం తపిస్తూ, ఆ వేదనలో ఎలా చనిపోతున్నానో, నువ్వు కూడా అదే పుత్ర వేదనతో చనిపోతావు!!” అని శపించాడు. ఈ శాపం ఖచ్చితంగా ఫలిస్తుందని దశరథుడికి తెలుసు, దానర్థం, ఈ జన్మలో అతనికి తప్పకుండా కొడుకు జన్మిస్తాడు. అప్పుడు మాత్రమే తానూ పుత్రశోకంలో, ఆ దుఃఖవేదనలో చనిపోతాడు. అంటే ఈ శాపం దశరధునికి సంతాన భాగ్యం కలిగించింది.

సుగ్రీవుని విషయంలో కూడా అలాంటి సంఘటనే జరిగింది. సీతాదేవిని వెతకడం కోసం, సుగ్రీవుడు వానర సైనికులను ఈ ప్రపంచపు వివిధ మూలలకు పంపినప్పుడు, ఏ దిశలకు వెళ్తే ఏ దేశం లేదా ఏ ప్రదేశాన్ని కనుగొంటారుబీ ఏ దిశలకి, ఏ మూలలకి వెళ్లాలో, ఎటువైపు వెళ్లకూడదో కూడా వారికి చెప్పేవాడని, వాల్మీకి రామాయణం తెలుపుతుంది.

సుగ్రీవుడి భౌగోళిక జ్ఞానాన్ని చూసి రాముడు ఆశ్చర్యపోయాడు. “సుగ్రీవా..ఇదంతా నీకెలా తెలుసు?” అని అడిగాడు.

సుగ్రీవుడు రామునితో ఇలా అన్నాడు: “నేను వాలికి భయపడి తిరుగుతున్నప్పుడు, నాకు భూమిపై ఎక్కడా ఆశ్రయం లభించలేదు ... నేను సురక్షితమైన స్థలం కోసం ఈ భూగోళమంతా మొత్తం వెతికాను, ఆ సమయంలో నాకు భూగోళ శాస్త్ర జ్ఞానం బాగా పెరిగింది. సుగ్రీవుడికి కనక ఈ సంక్షోభం రాకపోయిఉంటే, అతనికి భూగోళ శాస్త్ర జ్ఞానం ఉండేది కాదు. సీతామాతని కనుగొనడం చాలా కష్టమై యుండేది. అందుకే ఎవరో ఇలా చాలా అందంగా చెప్పారు – “అనుకూల పరిస్థితులే ఆహారం, కష్టాలే పోషకాలు, సవాళ్ళే దీవెనలు...వాటి ప్రకారం ప్రవర్తించేవారే సత్పురుషులు.” ప్రకృతి నుండి లభించే ప్రతీ పువ్వు ఒక వరం అయితే, ప్రతీ ముల్లు కూడా ఒక వరమే. అంటే, ఈరోజు మనకు లభించిన మంచి సమయాలతో మనం ఆనందించినట్లయితే, ఏదైనా దురదృష్టం, విపత్తు లేదా ఆటంకం సంభవించినప్పుడు భయాందోళనలు చెందే బదులు – బహుశా ఈ దుఃఖాలు, కష్టాలు రాబోయే సంతోషానికి మనలని సిద్ధంచేస్తు న్నాయా అని మనం ఆలోచించాలి. మనం చేయవలసిందల్లా మనలో ధైర్యాన్ని పెంపొందించుకోవడమే, ఈ విధంగా వచ్చే ప్రతీ పరిస్థితిని హృదయపూర్వకంగా అంగీకరించవచ్చు! సవాళ్లనేవి జీవితంలో కొన్ని ఉన్నతమైన విషయాల కోసం మనల్ని సిద్ధం చేస్తాయి.

**హార్ట్ ఫుల్ నెస్ ధ్యానం**
**అనువాద బృందం ఆంధ్రప్రదేశ్**

# ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి పవిత్రోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ







**ఒంటిమిట్ట పెన్ పవర్ ఆగస్టు 23 :** ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో ఆగస్టు 24 నుండి 26వ తేదీ వరకు జరగనున్న పవిత్రోత్సవాలకు శనివారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించారు. ఇందులో భాగంగా సాయంత్రం 6 గంటల నుండి మేధిని పూజ, మృత్సంగ్రహణం, అంకురార్పణ ఘట్టాలు నిర్వహించారు.

యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్ల గానీ తెలియక జరిగే దోషాల వల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు ప్రతి ఏడాదీ మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు నిర్వహిస్తుంటారు. పవిత్రోత్సవాల్లో భాగంగా ఆగస్టు 24వ తేదీ యాగశాలలో పవిత్ర ప్రతిష్ఠ, శయనాధివాసం, ఆగస్టు 25న పవిత్ర సమర్పణ, యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆగస్టు 26న యాగశాలలో వైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతితో పవిత్రోత్సవాలు ముగియనున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ శ్రీ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ నవీన్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# వైవియు డిగ్రీ ఐదు సెమిస్టర్ల ఇన్స్టంట్ పరీక్షల ఫలితాలు విడుదల




**కడప పెన్ పవర్ ఆగస్టు 23 :** యోగి వేమన విశ్వవిద్యాలయం అనుబంధ డిగ్రీ కళాశాలల ఇన్స్టంట్ పరీక్షల ఫలితాల ను వై వి యు ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు విడుదల చేశారు. ఈ సందర్భంగా కుల సచివులు ఆచార్య పి.పద్మ, పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కేఎస్వీ కృష్ణారావుతో కలసి ఉపకులపతి మాట్లాడుతూ బిఏ, బీకాం, బీఎస్సీ, బి.బి.ఎ, బ్యాచిలర్ ఆఫ్ వోకేషనల్ ఐదు సెమిస్టర్ల పరీక్షలు ఈనెల 5వ తేదీ నుంచి ప్రారంభమై 14వ తేదీకి ముగిశాయి. ఈ పరీక్షలకు1,012 మంది విద్యార్థులు హాజరు కాగా 977 ఉత్తీర్ణత సాధించారని వెల్లడించారు. పీజీ కోర్సులలో ప్రవేశాలకు అనువుగా ఫలితాలు వెంటనే విడుదల చేశామని తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన సమాధాన పత్రాల మూల్యాంకనం పూర్తి చేసి ఫలితాలు విడుదల చేసిన పరీక్షల విభాగాన్ని ఉపకులపతి అభినందించారు. విద్యార్థులు ఫలితాల కోసం https:www.yvuexams.in/results.aspx అనే వెబ్సైట్ ను సందర్శించాలని ఆచార్య కృష్ణారావు సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ గణేష్ నాయక్ పాల్గొన్నారు.

# ఉచిత ఇసుక విధానం సజావుగా అమలు చేయాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**



**అనంతపురం,పెన్ పవర్ ఆగస్టు 23 :** జిల్లాలో ఉచిత ఇసుక విధానం అమలును సజావుగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో మైన్స్ శాఖ పరిధిలో ఉచిత ఇసుక విధానం అమలుపై ఏజెన్సీలు, రవాణాదారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ఇసుక సక్రమంగా మనకు అందుతుందా లేదా, ఇసుక ధరలు మనకు ఎక్కువ ఉన్నాయా.. తక్కువ ఉన్నాయా, ఉచిత ఇసుక విధానం మీకు అనుకూలంగా ఉందా లేదా అంటూ కాల్స్ ద్వారా ఫీడ్బ్యాక్ తీసుకోవడం జరుగుతోందన్నారు. సక్రమంగా ఇసుక ఆపరేషన్స్ చేయాలని, ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని, ఇసుకను సక్రమంగా అందుబాటులో పెట్టాలన్నారు. ఇసుక లొకేషన్స్ లో ఉన్న వీఆర్వోలు, పంచాయతీ సెక్రటరీలు, మైన్స్ సిబ్బందితో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయాలని, అందులో అన్ని వివరాలు తెలియజేయాలన్నారు. ఎలాంటి నెగటివ్ ఫీడ్ బ్యాక్ రాకుండా ఉచిత ఇసుక విధానం అమలును సజావుగా చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ మైన్స్ డిడి ఆదినారాయణ, కనేకల్ తహసీల్దార్ బ్రహ్మయ్య, తాడిపత్రి మైన్స్ అధికారి, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పన

**జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్**



**నంద్యాల, పెన్ పవర్ ఆగస్టు, 23 :** స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలి జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ పేర్కొన్నారు. శనివారం జిల్లా రెవెన్యూ అధికారి ఛాంబర్ లో ఓటర్ల జాబితా రూపకల్పన పై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో డిఆర్ఓ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ స్వచ్ఛమైన తప్పులు లేని ఓటర్ల జాబితాను రూపొందించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహాయ సహకారాలు అందజేయాలన్నారు. ఓటర్ల జాబితాలో చనిపోయిన ఓటర్లు, మార్పులు, చేర్పులు, బూతు స్థాయి ఏజెంట్లతో పరిశీలించుకుని అభ్యంతరాలు ఉంటే ఈఆర్ఓ, ఏఆర్ఓలకు తెలియజేయాలని డిఆర్ఓ రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు సూచించిన అంశాలను ఎన్నికల సంఘానికి నివేదిస్తామని డిఆర్ఓ రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలియజేశారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికల్లో బ్యాలెట్ ఓటింగ్ బదులుగా ఈవీఎం ఓటింగ్ శాతం ఎక్కువగా నమోదవడం జరిగిందని వాటికి బదులుగా బ్యాలెట్ పేపర్ ఓటింగ్ శాతాన్ని పెంచాలన్నారు. నంద్యాల నియోజకవర్గం పాండురంగాపురం గ్రామానికి ప్రత్యేక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని రాజకీయ పార్టీ ప్రతినిధులు డిఆర్ఓను కోరారు. ఈ సమావేశంలో టిడిపి పార్టీ ప్రతినిధి ప్రసాద్ రెడ్డి, శివరామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సయ్యద్ రియాజ్ బాషా, సిపిఐ పార్టీ ప్రతినిధి పి.నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# కమలాపురములో వ్యవసాయ శిక్షణ కార్యక్రమం

**– ఏ.వీ.నరసింహా రెడ్డి**








**కమలాపురం, పెన్ పవర్ ఆగస్టు 23 :** కమలాపురం డివిజన్ పరిధిలోని వీరపునాయుని పల్లె మరియు ఎర్రగుంట్ల గ్రామ వ్యవసాయ సహాయకులకు మూడు రోజులు పాటు శిక్షణ కార్యక్రమాన్ని సహాయ వ్యవసాయ సంచాలకుల కార్యాలయము కమలాపురం నందు సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవీ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను , ప్రకృతి వ్యవసాయం గురించి తెలిపారు. ప్రకృతిలో లభించే వనరుల తోటి ఎలాంటి రసాయానిక ఎరువులు ,పురుగు మందులు లేకుండా పంటలు పండించడాన్నీ ప్రకృతి వ్యవసాయం అంటారు. శిక్షణ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు అందరికీ ప్రకృతి వ్యవసాయంలో పాటించే సార్వత్రిక సూత్రాలు, రాజీ లేని సూత్రాలు, కషాయాలు తయారీ విధానాలను గురించి వివరించారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా గ్రామ వ్యవసాయ సహాయకులకు అనిమేల గ్రామంలోని పీరయ్య రైతు క్షేత్రంను సందర్శించి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ద్వారా ఘనజీవామృతం, ద్రవ జీవామృతం తయారీ మరియు ఏటీఎం మోడల్ ను గ్రామ వ్యవసాయ సహాయకులకు డెమోల ద్వారా చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీరపునాయునిపల్లి మండల వ్యవసాయ అధికారి శ్యాం బాబు ఎర్రగుంట్ల మండలం వ్యవసాయ అధికారి సృజనా కుమారి గారు, గ్రామ వ్యవసాయ సహాయకులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.


వర్షాకాలంలో ఇళ్ల పరిసర ప్రాంతాలు

## పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్**

**సిరివెళ్ల,పెన్ పవర్ ఆగస్టు 23 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ పేర్కొన్నారు. శనివారం సిరివెళ్ల మండలం, సిరివెళ్ల గ్రామపంచాయతీలో నిర్వహించిన "స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ పరిశుభ్రత పట్ల మరింత చైతన్యం కలిగి స్వచ్ఛ ఆంధ్ర లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో ఇళ్ల పరిసర ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. నీరు నిల్వ ఉంటే దోమలు, ఇతర కీటకాలు వృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి శుక్రవారం "డ్రై డే"పాటించి నీటి ట్యాంకులు శుభ్రపరచుకొని ఎక్కడా నీరు నిల్వ లేకుండా పరిశుభ్రతను పాటించాలన్నారు. సచివాలయాలు, గ్రామపంచాయతీలలో పారిశుధ్య సిబ్బందితో పాటు ప్రజలందరూ పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అనంతరం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంపై చెత్తను చెత్తబుట్టలో వేయండి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి, వ్యర్థాలను వేరు చేద్దాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం. మన ఊరు పరిశుభ్రత మనందరి బాధ్యత అనే ప్లే కార్డులు చేత పట్టుకొని సిరివెళ్ల గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ లలితా బాయ్, సచివాలయ సిబ్బంది, ఉద్యోగులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సన్నాయి మేళాల కళాకారులే ముద్దు



సామాజికవేత్త.. కర్లపాటి

**విజయవాడ పెన్ పవర్ 23 :** గణేష్ ఉత్సవాల్లో నానాటికి పెరుగుతున్న శబ్ద కాలుష్యాన్ని నియంత్రించవలసిన అవసరం ఎంతైనా ఉందని సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు ఆయన మండప నిర్వాహకులను ఒక బహిరంగ ప్రకటనలో కోరారు. కొంతమంది మండప నిర్వాహకులు ఆచరిస్తున్న విధానాలు, ఆధునిక పద్ధతులు సాంప్రదాయ విలువల నుండి వైదొలిగి పర్యావరణ హానికి దోహదం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా డిజె సౌండ్ సిస్టమ్స్ అధికంగా ఉపయోగించడం వల్ల వృద్ధులు మరియ పిల్లలు తీవ్ర ఆరోగ్య సమస్యలకు గురౌతున్నారని తెలిపారు. కరోనా ప్రభావం వల్ల ఇప్పటికే గుండె సంబంధిత సమస్యలు పెరుగుతున్నాయని తెలిపారు. డిజె సౌండ్ సిస్టం బదులు సాధారణ మైకులు వినియోగించాలని, పెద్దపెద్ద విగ్రహాలకు బదులుగా కాలుష్యం లేని మట్టితో చేసిన విగ్రహాలు వినియోగించాలని, ట్రాఫిక్ కి అంతరాయం కలగకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. పండుగ యొక్క సాంస్కృతిక ప్రాముఖ్యతను గౌరవిస్తు, పర్యావరణ అనుకూలమైన మరియు సామాజిక బాధ్యతతో జరుపుకునేలా చూడాలని నిర్వాహకులకు విజ్ఞప్తి చేసారు. ఈ విషయం పై సంబందిత ఆదికారులు దృష్టి సారించాలని కోరారు. రాత్రి 10 గంటల తరువాత ఎటువంటి మైక్‌లకు అనుమతి ఇవ్వరాదని కోరారు.

## పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించండి

**- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



**కర్నూలు,పెన్ పవర్ ఆగస్టు 23 :** పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అంగన్వాడి సిబ్బందిని ఆదేశించారు. శనివారం గూడూరు మండలం నాగలాపురం గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తూ అక్కడే ఉన్న సిబ్బందితో మాట్లాడుతూ ఎంతమంది పిల్లలు ఉన్నారు. ప్రతి రోజు పిల్లలు అంగన్వాడి కేంద్రానికి వస్తున్నారా ?? అని కలెక్టర్ అంగన్వాడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు పౌష్టికాహారాన్ని సక్రమంగా అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. పిల్లల ద్వారా కలెక్టర్ రైమ్స్ చెప్పించారు.. పిల్లలకు టీవీ లో రైమ్స్ చూపిస్తున్నారా?? లేదా?? అని అంగన్వాడి సిబ్బందిని కలెక్టర్ ఆరా తీశారు. ప్లగ్ బాక్స్ రిపేర్ ఉన్నందున టీవీ పని చేయడం లేదని, అంగన్వాడి సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా వెంటనే రిపేర్ చేయించాలని కలెక్టర్ అంగన్వాడి సూపర్వైజర్‌ను ఆదేశించారు. గుడ్లు వాసన వస్తుండడంతో,. చెడిపోయిన వాటిని తిరిగి పంపించకుండా ఎందుకు అలాగే పెట్టుకున్నారని కలెక్టర్ అంగన్వాడి సిబ్బందిని ఆరా తీశారు?? ఎన్ని గుడ్లు వచ్చాయి, అందులో ఎన్ని గుడ్లు చెడిపోయాయి అనే నివేదిక తయారుచేసి రిపోర్ట్ తనకు సమర్పించాలని కలెక్టర్ అంగన్వాడి సూపర్వైజర్ ను ఆదేశించారు.. అనంతరం కిచెన్ ను పరిశీలిస్తూ పిల్లలకు శుచితో, రుచితో మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందచేయాలని కలెక్టర్ అంగన్వాడి సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో



మండల స్పెషల్ అధికారి మరియు హౌసింగ్ పిడి చిరంజీవి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, సర్పంచ్ నాయోమి, ఎంపిడిఓ మధులత, తహసిల్దార్ వెంకటేష్ నాయక్, అంగన్వాడి సూపర్వైజర్ జరీనా తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో ఉమ్మీద్ పై అవగాహనా సదస్సు






**నంద్యాల, పెన్ పవర్ ఆగస్టు 23 :** నంద్యాలలో వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో ఉమ్మీద్ పై అవగాహనా సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర వక్ఫ్ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మొహమ్మద్ అలీ పాల్గొన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో... కర్నూలు, నంద్యాల ఉమ్మడి జిల్లా పరిధిలోని మస్జీదులు, దర్గాలు, ఆశూరా?నాలు, ఇతర వక్ఫ్ సంస్థల వివరాలను 'ఉమ్మీద్ పోర్టల్' లో ఎంటర్ చేయడం ద్వారా పారదర్శకతను తీసుకురావడమే లక్ష్యంగా ఉమ్మీద్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సిఇఓ మొహమ్మద్ అలీ మాట్లాడుతూ ఉమ్మీద్ పోర్టల్ లో వివరాలను ఎంటర్ చేసే విధానం, దాని ప్రయోజనాలపై ముతవల్లీలకు స్పష్టమైన సూచనలు చేశారు. సంస్థల ఆస్తుల వివరాలు, ఆక్రమణల వివరాలు నమోదు చేయడం ద్వారా భవిష్యత్తులోనూ రికార్డులు సక్రమంగా ఉండేలా పారదర్శకత సాధ్యమవుతుందిని, వక్ఫ్ బోర్డు కేవలం 7% ఆదాయం మాత్రమే వక్ఫ్ నిధులుగా సేకరిస్తుందని, మిగిలిన 93% ఆదాయాన్ని వక్ఫ్ డీడ్ల ప్రకారం పేదల సంక్షేమం, విద్యారంగం కోసం వినియోగించాలన్నారు. కానీ అనేక సంస్థలు ఈ నిబంధనను పాటించడం లేదనన్నారు. మైనారిటీ మంత్రి మొహమ్మద్ ఫరూక్, వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ ఈ నిధులను పేదల సంక్షేమం, విద్యా అభివృద్ధి మరియు వక్ఫ్ ఆస్తుల రక్షణకు వినియోగించే చర్యలు చేపడుతున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో 300కి పైగా ముతవల్లీలు, నిర్వాహక కమిటీ సభ్యులు పాల్గొన్నారు. జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి సయ్యదా సబీహా పర్వీన్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఎక్కువ సంఖ్యలో వక్ఫ్ సంస్థలు ఉన్నాయని, జిల్లా యంత్రాంగం, వక్ఫ్ బోర్డు ప్రధాన కార్యాలయం సహకారంతో వక్ఫ్ ఆస్తులను ఆక్రమణల నుంచి రక్షించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఇన్ఫర్మేషన్ టెక్నీషియన్ షేక్ నసీర్, వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్లు షేక్ ఇమ్రాన్, సయ్యద్ సోహైల్, ముక్తార్, మురాద్ అన్సారీ, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఖుద్దూస్ బాషా తదితరులు పాల్గొన్నారు. అనంతరం ముతవల్లీలు ఈ అవగాహన కార్యక్రమంపై సంతృప్తి వ్యక్తం చేస్తూ వక్ఫ్ బోర్డు సీఈఓ మొహమ్మద్ అలీ, మైనారిటీ సంక్షేమశాఖా మంత్రి ఎన్ఎండి ఫరూక్, చైర్మన్ అబ్దుల్ అజీజ్ గారికి ధన్యవాదాలు తెలిపారు.

## కళాశాల యాజమాన్యాలు విద్యార్థుల భద్రత దృష్టి సారించాలి : ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్

**ఒంగోలు, పెన్ పవర్ ఆగస్టు 23 :** విద్యార్థుల సంక్షేమం, భద్రత,ర్యాగింగ్ కార్యకలాపాలు, గంజాయి, మాదకద్రవ్యాలు వాడకంపై కట్టుదిట్టు చర్యలు తీసుకోవడంపై దృష్టిసారిస్తూ, విద్యార్థులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, సవాళ్లపై అవగాహన కల్పించడం, వాటిని నివారించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఒంగోలు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని పలు ఇంజినీరింగ్ కళాశాలల యాజమాన్యాలు, ప్రిన్సిపాళ్లు, యాంటీ ర్యాగింగ్ స్క్వాడ్, అడ్మినిస్ట్రేషన్ విభాగాలు, హాస్టల్ వార్డన్స్, విద్యార్థులతో జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, కళాశాల యాజమాన్యాలు కేవలం విద్యా బోధనకే పరిమితం కాకుండా, విద్యార్థుల మానసిక, శారీరక క్షేమంపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకునేందుకు దారితీసే ఒత్తిడి, అకాడమిక్ భారం, వ్యక్తిగత సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించేందుకు కౌన్సిలింగ్ సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, వేధింపులు సమాజంలో తీవ్రమైన నేరాలని స్పష్టం చేశారు. ఈ నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, కళాశాల యాజమాన్యాలు ఎలాంటి జాప్యం లేకుండా పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.




కళాశాలల్లో మహిళా భద్రతకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయాలని, వాటి పనితీరును సమీక్షించాలని కోరారు. ఫిర్యాదులకు సంబంధించిన కంప్లైంట్ బాక్స్ ను ఏర్పాటు చేయాలని, సమస్యలపై నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. చట్టాలు, శిక్షలు గురించి తెలియచేసారు. హాస్టళ్లలో విద్యార్థుల భద్రతను పర్యవేక్షించడం చాలా ముఖ్యమన్నారు. హాస్టల్ వార్డెన్లు, మెస్ నిర్వాహకులు నిరంతరం విద్యార్థులతో సంప్రదింపులు జరిపి, వారి అభిప్రాయాలను తీసుకోవాలని సూచించారు. హాస్టళ్లలో రిజిస్టర్ ను నిర్వహించాలని, మాదకద్రవ్యాలు జోలికి వెళ్ళకుండా విద్యార్థులను చైతన్య పరచాలన్నారు. సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియాలో వచ్చే మోసాలు, బెదిరింపుల పట్ల జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాలపై, రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించాలని,కళాశాల ప్రాంగణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సమావేశాలు తరచుగా నిర్వహిస్తామని ఎస్పీ నిర్ణయించారు. కళాశాలలో ఏమైనా అనుకోని సంఘటనలు జరిగినట్లయితే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112/100 కు తెలియజేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు,ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ దేవ ప్రభాకర్, ఒంగోలు తాలూకా సీఐ విజయకృష్ణ, ఒంగోలు రూరల్ సీఐ యన్. శ్రీకాంత్ బాబు,సింగరాయకొండ సీఐ హాజరత్తయ్య, ఎస్పైలు, ఐఐఐటీ ఎస్ఎన్ పాడు, పేస్, రైజ్, క్విజ్, మలినేని, ఎస్జిఐటి మార్కాపురం, కిట్స్ మార్కాపురం, ఏ1 గ్లోబల్, ఇందిరా ఇంజినీరింగ్ కాలేజీ , పలు ఇంజినీరింగ్ కాలేజీలు యాజమాన్యాలు, ప్రిన్సిపాళ్లు, యాంటీ ర్యాగింగ్ స్క్వాడ్, అడ్మినిస్ట్రేషన్ విభాగం, హాస్టల్ వార్డన్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## హాథిరాంజీ మఠం భవనంను సందర్శించిన కలెక్టర్, ఎమ్మెల్యే




**తిరుపతి, పెన్ పవర్ ఆగస్టు 23 :** ప్రభుత్వము దేవాలయాలకు, మఠాలకు చాలా ప్రాధాన్యత ఇస్తుందని,గాంధీ రోడ్ లోని హాథిరాంజీ మఠం భవనంను పూర్తిగా కూల్చి వేస్తామన్నది, అపోహ్ అని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. శనివారం స్థానిక గాంధీ రోడ్‌లోని హాథిరాంజీ మఠం భవనంను తిరుపతి శాసనసభ్యులు ఆరని శ్రీనివాసులు, నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య లతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్.. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. హాథిరాంజీ మఠం 120 సంవత్సరాలు చరిత్ర కలిగిందని తెలిపారు.మఠంనందు హాజీరాంజి భక్తులు, స్వామీజీలు, సాధువులు, స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ఇక్కడ అన్నదాన కార్యక్రమాలు కూడా జరిగేవని తెలిపారు. కాలక్రమేని మఠం రీజనల్ ఎండోమెంట్ కార్యాలయము, కోర్టు కూడా ఉండేవని తెలిపారు. గడిచిన 30, 40 సంవత్సరాల నుంచి మఠం వాళ్లు 60 షాపులకు పైగా అద్దెకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ భవనం దగ్గర మెయింటెనెన్స్ సరిగా లేకపోవడం వలన కాలక్రమణి భవనం శిధిలావస్థకు చేరిందని మొదటి అంతస్తులో కొన్నిచోట్ల పగుళ్ళు, కృంగు పోవడం జరిగిందని తెలిపారు. దీన్ని ఏడు సంవత్సరాల నుంచి మున్సిపల్ కార్పొరేషన్ వాళ్లు తరచుగా పరిశీలించడం జరిగిందని ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉంది కాబట్టి మఠం వాళ్లు దేవాదాయ శాఖ వారికి లేక రాయడం జరిగిందని, అనంతరం ఐఐటి నిపుణులు భవనాన్ని పరిశీలించిన రిపోర్టు మేరకు మఠం లోని పగుళ్లు, కుంగిపోయిన ప్రదేశాలను చూడడం కచ్చితంగా ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని ఐఐటి నిపుణులు తెలపడం జరిగిందని తెలిపారు. హాథిరాంజీ మఠం భవనాన్ని పూర్తిగా కూల్చివేస్తామన్నది అపోహమాత్రమేనని, కొన్నిచోట్ల పగుళ్ళు కృంగిపోవడం వల్ల భవనం శిధిలావస్థకు చేరడం జరిగిందని తెలిపారు. ఎవరికి ప్రాణం నష్టం జరగకూడదనేదే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం. ఈ మఠం బంజారా కమిటీకి సెంటిమెంటుతో కూడినదని వారి మనోభావాలను దెబ్బతీసే అవకాశం ఉండదని తెలిపారు.కుంగిన, పగుళ్ళు వచ్చిన ప్రాంతాల్లో మాత్రమే ఏమి చేయాలన్నది ప్రత్యామ్నాయ నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఐఐటి నిపుణులు ఇచ్చిన రిపోర్టు మేరకు శాసనసభ్యులు,



కమిషనర్, సాధువులు, షాప్ ఓనర్స్ తో కలిసి చర్చించుకొని తగు నిర్ణయాలు తెలపడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వానికి కూడా దేవాలయాలకు, మఠాలకు చాలా ప్రాధాన్యత ఇస్తుందని, అలాగే ప్రాణా నష్టం జరగకుండా చూడడం మా బాధ్యత అని తెలిపారు. తిరుపతి శాసనసభ్యులు మాట్లాడుతూ.. హాథిరాంజీ మఠంను



భక్తులకు విస్తీర్ణమైన ప్రదేశంలో నివాసముండి భోజనాలు చేసి కాలి నడకన తిరుమలకు వెళ్లడం ఆనవాయితగా వచ్చేది అన్నారు. హాథిరాంజీ మఠం పురాతనమైంది అని భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా భక్తులకు, ఇక్కడ ఉన్నటువంటి దుకాణాల వారికి ప్రమాదం జరగకుండా చూడాలని అధికారులకు ప్రభుత్వము ఆదేశించడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగానే జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ తో కలిసి ఇక్కడ పరిస్థితులను పరిశీలించడం జరిగినదని తెలిపారు. ఐఐటి నిపుణులు నివేదిక ఇచ్చారు వారు సూచనలు సలహాలను ఇవ్వడం జరిగిందని తెలిపారు. భవనాన్ని పూర్తిగా కూల్చి వేస్తామని మీడియా ద్వారా అపోహాలు రావడం జరిగిందని, తెలంగాణ, మహారాష్ట్ర, పాండిచ్చేరి మఠాధిపీఠాధిపతులు ఈ భవనాన్ని కూల్చకూడదని తెలిపారన్నారు. జిల్లా కలెక్టర్, ఐఐటి నిపుణులు ఈ భవనాన్ని క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందని ఈ సమస్యను పరిష్కరించే దిశగా చూస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ అండ్ బ్యూటిఫుల్ చైర్మన్ సుగుణమ్మ, డిప్యూటీ మేయర్ లు ముద్ర నారాయణ, ఆర్సి మునికృష్ణ, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, హస్తకళ కార్పొరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, మఠం ఎ ఓ బాపిరెడ్డి, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




శూన్యం అనగానే ఏమీ లేనిది అని అందరూ భావిస్తారు. మన లక్ష్యం శూన్యం అని చెబితే ఎవరూ నమ్మడానికి ఇష్టపడరు. అయితే శూన్యం నుండే అన్ని పదార్థాలు వచ్చాయనేది ఒక ఆధ్యాత్మిక సత్యం. శూన్యం అంటే ఏమీ లేకపోవడం కాదు. అది ఒక శుద్ధమైన సామర్థ్య శక్తి.దాని నుండి పుట్టేదిసంకల్పం. అపరిమితమైన సంతోషం ఆనందానికి, అక్కడి నుంచి, పరమానందానికి దారి తీస్తుంది.అపారమైన పరమానందం తిరిగి శూన్యానికి దారితీస్తుంది.

ఇదంతా ఒక వలయం.

(ది పవర్ ఆఫ్ పారడాక్స్-దాజీ పార్ట్ 4)

## నీతికి ,నిజాయితీకి, నిర్భీతికి, నిరాడంబరతకు నిలువుటద్దం

### స్వర్గీయ టంగుటూరి ప్రకాశం పంతులు : డా. తులసి రెడ్డి



**కడప పెన్ పవర్ ఆగస్టు 23 :** స్వాతంత్ర సమరయోధుడు ,ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ టంగుటూరి ప్రకాశం పంతులు నీతికి ,నిజాయితీకి, నిర్భీతికి, నిరాడంబరతకు, ధైర్య సాహసాలకు మారుపేరు అని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి కొనియాడారు. శనివారం వేంపల్లిలో స్వర్గీయ ప్రకాశం పంతులు 153 వ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ స్వయంకృషి, స్వీయ ప్రతిభతో ఒక సామాన్యుడు ,ఒక వారాలబ్బాయి మాన్యుడు, అసామాన్యుడు కాగలడని ,రాజమండ్రి మున్సిపల్ చైర్మన్, మద్రాస్ ప్రెసిడెన్సీ ప్రధాని,ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి కాగలడని పంతులుగారు నిరూపించారన్నారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా తన బట్టలు తనే ఉతుక్కునేవాడు. అటువంటి నిరాడంబరుడు. 1928 ఫిబ్రవరి 3వ తేదీన మద్రాసులో సైమన్ కమిషన్కు వ్యతిరేకంగా నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొని ఆంగ్లేయుల తుపాకీ గుళ్ళకు ఎదురు నిలిచిన సాహసి ప్రకాశం పంతులు .అప్పటినుండి ఆయనకు ఆంధ్ర కేసరి అని బిరుదు వచ్చింది. ఆయన పేరు మీద ప్రకాశం జిల్లా ఏర్పాటు కావడం ,విజయవాడ వద్ద కృష్ణా నది మీద నిర్మించిన బ్యారేజీకి ప్రకాశం బ్యారేజీ అని పేరు పెట్టడం ముదావహం. తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంకు శంకుస్థాపన చేసి విద్యాదాతగా పేరుగాంచారు. ప్రకాశం పంతులు జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం, అనుసరణీయం ,స్ఫూర్తిదాయకం, మార్గదర్శకమని తులసిరెడ్డి శ్లాఘించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ధ్రువ కుమార్ రెడ్డి, వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామకృష్ణ , చక్రాయపేట మండల శాఖ అధ్యక్షులు రామాంజనేయరెడ్డి, అమర్నాథ్ రెడ్డి ,ఉత్తన్న ,భద్రి ,రాఘవయ్య, వేమా రాజ ,సాయి తదితరులు పాల్గొన్నారు.

**శ్రద్ధాంజలి :** భారత కమ్యూనిస్టు పార్టీ అగ్రనేత ,మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ సురవరం సుధాకర్ రెడ్డి గారి మరణం పట్ల తులసిరెడ్డి విచారం వ్యక్తం చేశారు .సురవరం సుధాకర్ రెడ్డి నిరాడంబరతకు ,నీతికి ,నిజాయితీకి నిలువెత్తు నిదర్శనమని, ఆచరణాత్మక రాజకీయ దృక్పథం కలిగినవాడని తులసి రెడ్డి కొనియాడారు .సుధాకర్ రెడ్డి పవిత్ర ఆత్మకు పరమేశ్వరుడు ప్రశాంతిని ప్రసాదించాలని ఆయన ప్రార్థించాడు .ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాప సానుభూతి తెలియజేశారు.

**బిజెపి చేతిలో జగన్ కీలుబొమ్మ :** ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బిజెపి బలపరిచిన రాధాకృష్ణన్‌కు మద్దతు ఇవ్వాలని వైకాపా పార్టీ నిర్ణయించడం ద్వారా జగన్ నిజ స్వరూపం బయటపడింది అని తులసి రెడ్డి వ్యాఖ్యానించారు. తన కేసుల కోసం, తన స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను జగన్మోహన్ రెడ్డి తాకట్టు పెడతాడని మరోసారి తేలిపోయిందని తులసి రెడ్డి అన్నారు. జగన్ పార్టీకి ఓటు వేస్తే బిజెపి పార్టీకి ఓటు వేసినట్టే అని ప్రజలు గుర్తించాలని తులసిరెడ్డి కోరారు. ఆంధ్రప్రదేశ్లో బిజెపి అంటే భారతీయ జనతా పార్టీ కాదని, బి అంటే బాబు, జె అంటే జగన్, పి అంటే పవన్ అని మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ చెబుతూ వస్తోంది. ఇదే విషయం ఉపరాష్ట్రపతి ఎన్నికల సందర్భంగా రుజువైందని తులసిరెడ్డి వ్యాఖ్యానించారు. వైకాపా, టిడిపిలది రాష్ట్రంలో కుస్తీ, ఢిల్లీలో దోస్తీ అన్నట్లుగా తయారైందని ఆయన ఎద్దేవా చేశారు.

## మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల సిపిఐ విశాఖ జిల్లా సమితి తీవ్ర సంతాపం



**విశాఖ పెన్ పవర్ ఆగస్టు 23 :** విశాఖపట్నం, అల్లిపురం సిపిఐ జిల్లా కార్యాలయం లో సిపిఐ పూర్వ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల సిపిఐ విశాఖ జిల్లా సమితి తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. విద్యార్థి దశ నుండే వామపక్ష భావజాలాన్ని వణికి పుచ్చుకొన్న సుధాకర్ రెడ్డి విద్యార్థి, యువజన నాయకుడిగా ఉమ్మడి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా, రాష్ట్ర పార్టీ సహాయ కార్యదర్శిగా, రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించిన ఆయన పార్టీ అభివృద్ధి కృషి చేసిన మృతి పార్టీకి తీరని నష్టంమని వారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపింది. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు ఎం పైడిరాజు, జిల్లా కార్యదర్శి ఎస్కె రేహిమాన్, సహాయ కార్యదర్సులు కె.సత్యనారాయణ, పి.చంద్రశేఖర్, కె.సత్యాంజనేయ, ఆర్ శ్రీనివాసరావు, ఎన్.నాగభూషణరావు, సిఎన్ క్షేత్రపాల్, కె.వనజాక్షి తదితరులు పాల్గొని సంతాపం ప్రటించారు.

## వినాయక చవితి విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

సి.ఎస్.పురం, పెన్ పవర్ ఆగస్టు 23 : వినాయక చవితి పండుగ సందర్భంగా గ్రామాలలో వినాయక స్వామి విగ్రహాలు మండపాలను ఏర్పాటు చేసేందుకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని సీఐ భీమా నాయక్ అన్నారు. రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ లో శనివారం గణేష్ విగ్రహా మండపాల నిర్వాహకుల కమిటీతో సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా సామరస్యంతో జరుపుకోవాలని, వినాయక చవితి పండుగ సందర్భంగా గ్రామాలలో వినాయక స్వామి విగ్రహాల మండపాలను ఏర్పాటు చేసేందుకు తప్పనిసరిగా ప్రభుత్వం సూచించిన నియమ నిబంధనలను పాటించాలని తెలిపారు. విగ్రహాలను గ్రామాలలో ఏర్పాటు చేసేందుకు కమిటీ ఏర్పాటు చేసుకోవాలి ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా క్రమశిక్షణ పాటించాలని, నిమజ్జనం చేసే తేదీ, నిమజ్జనం చేసే చోటు, ఊరేగింపు చేసే వాహనం వివరాలు పొందపరిచి దరఖాస్తును అందజేయాలని తెలిపారు.

# జెలెన్ స్కీ-పుతిన్... నూనె-వెనిగర్.. కలపలేం: ట్రంప్




**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రాణ స్నేహితులను పాలు-నీళ్లతో పోల్చుతాం... వీరిని ఎంతకూ విడదీయలేం. అలాగే ఇద్దరు బద్ద శత్రువులను ఉప్పు-నిప్పుతో పోల్చుతాం.. వీరిని అసలు కలపడం సాధ్యం కాదని అర్థం. ఇప్పుడు ఉక్రెయిన్-రష్యా అధ్యక్షులు జెలెన్ స్కీ-పుతిన్ లను ఇదే విధంగా అభివర్ణించారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. ఔను మరి.. ఆ రెండు దేశాల మధ్య మూడున్నరేళ్లుగా యుద్ధం సాగుతోంది. ఈ సమయంలో ప్రపంచమంతా ఎంతోకొంత మారింది...! కానీ, పుతిన్-జెలెన్ స్కీల మధ్య వైరం మాత్రం ఇంకా పెరిగిందే కానీ తగ్గలేదు.

**యుద్ధం ప్రారంభంలోనే..**

2022 ఫిబ్రవరిలో మొదలైంది రష్యా-ఉక్రెయిన్ యుద్ధం. పుతిన్-జెలెన్ స్కీ భేటీ అవుతారంటూ అప్పట్లోనే పెద్ద ఎత్తున కథనాలు వచ్చాయి. తటస్థ దేశం దీనికి వేదిక అవుతుందని భావించారు. కానీ, అలాంటిదేమీ లేదు. ఇప్పుడు ట్రంప్.. ఆ ఇద్దరు బద్ధ విరోధులను కలవడం అంటే సాధ్యం కాదనే అర్థం వచ్చేలా మాట్లాడారు. రష్యా-ఉక్రెయిన్ మధ్య శాంతి ప్రయత్నాలపై రెండు వారాల్లో ముఖ్య నిర్ణయం తీసుకుంటామని, కానీ, పుతిన్-జెలెన్ స్కీ సమావేశం నూనె-వెనిగర్ లను కలపడం అంత కష్టమని వ్యాఖ్యానించారు.

**యుద్ధం ముగిస్తారా? మా ఫ్యాక్టరీపై దాడి చేస్తారా...?**

యుద్ధం ముగింపులో పుతిన్-జెలెన్ స్కీ కలిసి పనిచేస్తారా? అన్నది తనకు స్పష్టత లేదని... మున్ముందు వారి మధ్య సమావేశానికి తాను హాజరవుతానో లేదోనని ట్రంప్ పేర్కొన్నారు. కాగా, తాజాగా రష్యా డ్రోన్లతో పెద్దఎత్తున ఉక్రెయిన్ పై విరుచుకుపడింది. ఈ క్రమంలో అమెరికాకు చెందిన ఫ్యాక్టరీ దెబ్బతిన్నది. దీనిపై ట్రంప్ మండిపడ్డారు. ఇలాంటి చర్యలకు రష్యాపై భారీ ఆంక్షలు ఎదుర్కొనాల్సి ఉంటుందని హెచ్చరించారు. తాను యుద్ధం ముగించాలని చూస్తుంటే.. పుతిన్ మాత్రం భిన్నంగా వెళు_న్నారని అన్నారు.

**రెండు వారాల సమయంలో...**

మూడున్నరేళ్ల యుద్ధం ముగింపుపై పుతిన్-జెలెన్ స్కీ ఏమనుకుంటున్నారనేది స్పష్టత రావడానికి తనకు రెండు వారాలు పడుతుందని ట్రంప్ అన్నారు. వారిద్దరూ ఓ ఒప్పందం చేసుకోకుంటే తానే నిర్ణయం తీసుకుంటానని చెప్పారు. అది భారీ ఆంక్షలా? సుంకాలా? ఒకవేళ రెండూ కావొచ్చన్నారు. కాగా, ట్రంప్.. ఇప్పటికే పుతిన్ తో అలస్కాలో సమావేశం అయ్యారు. యూరోప్ దేశాల అధినేతలతో కలిసి జెలెన్ స్కీతో కూడా భేటీ అయ్యారు. ఇక మిగిలింది పుతిన్-జెలెన్ స్కీలను కూర్చోబెట్టడమే. ఆ పని చేస్తున్నామని ప్రకటించారు. త్రైపాక్షిక సమావేశానికి తాము సిద్ధమేనని జెలెన్ స్కీ చెప్పారు.

# పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ క్షీణించడానికి కారణం అదేనా?



**హైదరాబాద్ పెన్ పవర్:** పాకిస్తాన్ ఎప్పుడూ భారతదేశం మీద పగ సాధించాలని, భారతదేశాన్ని నాశనం చేయాలని ప్లాన్ వేయడం తప్ప ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుకునే ప్రయత్నాలు అయితే చేయడం లేదు. ఒకప్పుడు పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ భారతదేశం ఆర్థిక వ్యవస్థకు సరి సమానంగా ఉండేది.అలాంటి పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటుంది.. మరి ఇంతకీ పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ రోజురోజుకీ క్షీణించడానికి కారణం ఏంటి..? ఎందుకు పాకిస్థాన్ ఆర్థిక సంక్షోభం ఎదుర్కొంటుంది?అనేది ఇప్పుడు తెలుసుకుందాం..పాకిస్తాన్ ఎప్పుడూ మతపరమైన తీవ్రవాదాన్ని రెచ్చగొడుతూ ఆర్థిక వ్యవస్థపై శ్రద్ధ పెట్టడం మానేసింది. మతపరమైన తీవ్రవాదం పెరగడం వల్ల పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ క్షీణిస్తోంది అని కొన్ని నివేదికల్లో తేలింది. అయితే ది ఎక్స్ప్రెస్ ట్రిబ్యూట్ నివేదిక 2023 జనాభా, గృహ గణన నుండి పొందిన డాటా ప్రకారం..పాకిస్థాన్లో దాదాపు 6 లక్షల మసీదులు,36వేల మతపరమైన సెమినరీలు ఉన్నాయి. ఇక 23 వేల కర్మాగారాలు మాత్రమే ఉన్నాయి అంటూ తెలియజేసింది.. ఇక ప్రణాళిక మంత్రి అహ్సన్ ఇక్బాల్ విడుదల చేసిన 2023 జనాభా లెక్కల నివేదిక ప్రకారం చూస్తే.. పాకిస్థాన్లో 23 వేల కర్మాగారాలు, 6,04,300 చిన్న ఉత్పత్తి యూనిట్లు, 2,42,000 పాఠశాలలు, 11568 కాలేజీలు,214 యూనివర్సిటీలు,6,04,000 మసీదులు, 36,331 మదర్సాలు ఉన్నాయని తెలిపారు.

అయితే పాకిస్తాన్లో ఉన్న పాఠశాలలో ఎక్కువ భాగం ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్నవేనని, వీటిలో 11,568 కాలేజీలు ఉన్నాయని,వీటిలో ప్రైవేట్ రంగం వాటా కూడా కొంచెం ఎక్కువగానే ఉందని ఆర్థిక సర్వే వెల్లడించింది. ఇక ఈ నివేదిక ప్రకారం సింధు ప్రావిన్సులు, పంజాబ్, కరాచీ ప్రాంతం ఆర్థిక సంస్థలు, శ్రామిక శక్తి రెండిట్లోనూ అత్యధిక సాంద్రతను కలిగి ఉన్నాయి. ఆ తర్వాత స్థానాల్లో ఉన్న ఖైబర్ పఖ్తుంఖ్వా , బలచిస్తాన్ లు అశాంతితో కూడిన ప్రదేశాలు. పాకిస్తాన్ దేశం మొత్తంలో 29,836 ప్రభుత్వ కార్యాలయాలు,10,452 సెమీ గవర్నమెంట్ ఆఫీసులు, అలాగే 19,645 బ్యాంకులు ఉన్నాయి..

అయితే పాకిస్తాన్ ఆర్టిక వ్యవస్థ దెబ్బ తినడానికి కారణం అక్కడ ఉన్న వ్యాపారాలు చాలా వరకు చిన్న తరహావే. ఈ వ్యాపారాలు కొద్ది మందికి మాత్రమే ఉపాధిని కల్పిస్తున్నాయి. అలా పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ క్షీణించడానికి కారణం అక్కడి ప్రజలకు సరైన ఉపాధి లేకపోవడమే. ఎప్పుడు మతపరమైన కల్లోలాలు, ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం తప్ప ప్రజలకు సరైన ఉపాధి కల్పించలేకపోతుంది పాకిస్తాన్ గవర్నమెంట్. అందుకే పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ రోజు రోజుకి క్షీణిస్తోంది అని కొన్ని నివేదికలు తెలియజేస్తున్నాయి..

# పెద్దాపురంలో సీఎం చంద్రబాబు బహిరంగ సభ

## “ప్రపంచంలోనే గొప్ప నగరంగా అమరావతిని తీర్చిదిద్దుతాం”






పెద్దాపురం, కాకినాడ స్టాఫ్ రిపోర్టర్, పెన్‌పవర్, ఆగస్టు 23: కాకినాడ జిల్లా పెద్దాపురంలో నిర్వహించిన “స్వర్ణాంధ్ర%-%స్వచ్ఛాంధ్ర” కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఘాటుగా ప్రసంగించారు. రాష్ట్ర అభివృద్ధి, పేదరిక నిర్మూలన, ప్రజా సంక్షేమమే తన ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

**అభివృద్ధి – పరిశుభ్రతపై దృష్టి**

“స్వర్ణాంధ్ర కావాలంటే మన ఆలోచనా విధానం మారాలి” అని సీఎం పిలుపునిచ్చారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని గుర్తుచేశారు. గత వైసీపీ ప్రభుత్వం చెత్తపై పన్ను వేసి, కానీ చెత్త తొలగించలేదని విమర్శించారు. “అక్టోబర్ 2 నాటికి అన్ని మున్సిపాలిటీల్లో చెత్త నిర్మూలన కార్యక్రమాన్ని మొదలు పెడతాం. చెత్త నుంచి కూడా సంపద సృష్టించవచ్చు” అని వివరించారు.

**వైసీపీపై ఘాటు విమర్శలు**

చంద్రబాబు వైసీపీపై మండిపడ్డారు. “గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేసింది. అరాచక పాలన కొనసాగింది. ప్రజా ఆరోగ్యాన్ని గాలికొట్టేసింది. తప్పుడు వార్తలు రాయించేందుకే పత్రిక పెట్టుకున్నారు. నేర చరిత్ర కలిగిన వారు రాజకీయాల్లోకి వచ్చారు” అని తీవ్రంగా విమర్శించారు. ప్రజలు అలాంటి వారిని దూరంగా ఉంచాలని పిలుపునిచ్చారు.

**సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలు**

సీఎం మాట్లాడుతూ పలు హామీలు, భరోసాలు ఇచ్చారు:
పెద్దాపురంలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తామని హామీ.రైతులకు అన్నదాత సుఖీభవ కింద డబ్బులు జమ అవుతున్నాయని తెలిపారు.
40 వేల హెయిర్ కటింగ్ సెలూన్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు.మహిళలకు ఉచిత బస్సు సదుపాయం, పుణ్యక్షేత్ర యాత్రలు సులభమవుతున్నాయని వివరించారు.సీ వీడ్‌తో ఆదాయం పెంచేందుకు చర్యలు, లక్షమంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే ప్రణాళికలు ఉన్నాయని చెప్పారు.పోలవరంను 2027 నాటికి పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని హామీ ఇచ్చారు.
అమరావతిని ప్రపంచంలోనే గొప్ప నగరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకున్నామని, విశాఖకు రైల్వే జోన్ వస్తోందని వివరించారు.

**బాబు వ్యాఖ్యలు – సభికుల్లో ఉత్సాహం**

“ఓటు వేయడంలో కూడా పది సార్లు ఆలోచించాలి. అప్పుడే రాష్ట్రం ముందుకు సాగుతుంది. వైకుంఠపాళీ ఆటలు వద్దు.. మనకు అభివృద్ధి కావాలి, పేదరికం పోవాలి” అంటూ చంద్రబాబు పిలుపునిచ్చారు. అమరావతి, విశాఖపట్నం, తిరుపతిని మహానగరాలుగా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు.

**ప్రత్యేక ఆకర్షణ**

సభలో భాగంగా ప్రభుత్వ అధికారులు ఏర్పాటు చేసిన బుర్రకథ గానం కార్యక్రమం జనాన్ని ఆకట్టుకుంది. సభకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరై సీఎం ప్రసంగానికి చప్పట్లు కొట్టారు.





# ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు పేద విద్యార్థులకు వరం






**ఎమ్మెల్యే ఆనందరావుకు అభినందనలు**

**హర్షం వ్యక్తం చేసిన పి డి ఎస్ యు విద్యార్థి సంఘం**

అమలాపురం పెన్ పవర్ ఆగస్టు 23 :డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముఖ్య కేంద్రం అమలాపురంనకు జిల్లా నలుమూలల నుండి ఉన్నత విద్య అభ్యసించడానికి జిల్లా కేంద్రానికి ఎంతో మంది నిరుపేద విద్యార్థులు వస్తున్న నేపథ్యంలో అమలాపురంలో స్వాతంత్రం వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడం విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు ఈ నేపథ్యంలో గత 20 సంవత్సరాలుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు సుదీర్ఘమైన పోరాటం నిర్వహించిందని అధికారులు ప్రజా ప్రతినిధులకు అనేక సార్లు విన్నవించి విద్యార్థులతో ఉద్యమం నిర్వహించిందని ఉద్యమ ఫలితంగా పేద విద్యార్థుల ఆకాంక్షలకు అనుగుణంగా అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు చేసిన కృషి. పట్టుదల వలన నేడు అమలాపురంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం హర్షణీయమని, పేద విద్యార్థులకు వరంగా మారిందని, ఆర్థికపరమైన ఇబ్బందుల వలన ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో వేలకు వేలు ఫీజులు కట్టలేక ఉన్నత విద్యకు దూరమవుతున్న నిరుపేద విద్యార్థుల్లో ఆనందం కలిగించిందని 75 సంవత్సరాల డిగ్రీ కళాశాల కల ఫలించిందని పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు తెలిపారు.ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల మంజూరు చేయించిన ఎమ్మెల్యే ఆనందరావు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వారికి పి డి ఎస్ యు విద్యార్థి సంఘం జిల్లా కార్యవర్గం, అమలాపురం పరిసర ప్రాంత విద్యార్థులు. ప్రజలు. మేధావుల తరపున అభినందనలు తెలియజేశారు. జిల్లా ముఖ్య కేంద్రం అమలాపురంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల (కో ఎడ్యుకేషన్) పాలిటెక్నిక్ ఐటిఐ ఇంజనీరింగ్ కళాశాల లాంటి ప్రభుత్వ విద్యాసంస్థలు ఏర్పాటు చేసి పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ అమలాపురంలో ఏర్పడిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలను పేద విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని రేవు తిరుపతిరావు సూచించారు.



# బౌలింగ్ కోసం ఆ మూడింటినీ బుమ్రా వదిలేశాడు: భరత్ అరుణ్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంటర్నెట్ డెస్క్: జస్‌ప్రీత్ బుమ్రా పేరు చెప్పగానే మనకు అతడి యూనిక్ యాక్షన్, సర్రున దూసుకొచ్చే బంతులే గుర్తుకు వస్తాయి. అయితే దీని కోసం బుమ్రా ఎంతో కష్టపడ్డాడు. ఎన్నో త్యాగాలు చేశాడు. బౌలింగ్‌లో మరింత వేగం కోసం తనకిష్టమైన మూడు ఆహారాలనూ వదిలేశాడు. ఈ విషయాన్ని టీమ్‌ఇండియా మాజీ బౌలింగ్ కోచ్ భరత్ అరుణ్ తెలిపాడు. అలాగే బుమ్రా బౌలింగ్ యాక్షన్ వల్ల అతడి శరీరం చాలా ఒత్తిడికి గురైంది. దీంతో అతడి కోసం ప్రత్యేక ప్లాన్‌ను సిద్ధం చేశానని అప్పటి రోజులను భరత్ గుర్తుకు తెచ్చుకున్నాడు. 'ఫిట్‌నెస్ అనగానే మనకు విరాట్ కోహ్లీ గుర్తుకు వస్తాడు. కానీ ఈ విషయంలో జస్‌ప్రీత్ బుమ్రా కూడా ఏం తక్కువ కాదు. 2013లో బుమ్రా అండర్-19 క్యాంప్‌లో భాగంగా సెలెక్షన్ కోసం ఎన్‌సీఏకు (%చీజూ%) వచ్చాడు. అతడు తుది జట్టులో లేడు. కానీ నేషనల్ క్రికెట్ అకాడమీ క్యాంప్‌నకు వచ్చిన 30 మంది సభ్యుల్లో ఉన్నాడు' అని భరత్ ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వివరించాడు.

'అప్పట్లో బుమ్రా మరీ వేగంగా బంతులేయలేకపోయాడు. దీంతో మేం ఫిజియో, స్ట్రెంత్ అండ్ కండీషనింగ్ కోచ్‌తో మాట్లాడాం. మేమంతా అతడి యాక్షన్ జోలికి వెళ్లకూడదనుకున్నాం. ఎందుకంటే అది యూనిక్ యాక్షన్. దాంతో చాలా పేస్ జనరేట్ చేయొచ్చని మాకు అనిపించింది. కానీ అదే సమయంలో ఆ యాక్షన్ వల్ల అతడి శరీరం మీద తీవ్రమైన ఒత్తిడి పడుతుందని గుర్తించాం' అని భరత్ పేర్కొన్నాడు. ఆ సమయంలో బుమ్రాతో తాము మాట్లాడిన విషయాన్ని వెల్లడించాడు. 'మేం బుమ్రాను పిలిచి అతడితో మాట్లాడాం. ఫాస్ట్ బౌలర్‌గా రాణించాలంటే ఫిజికల్‌గా కూడా ఫిట్‌గా ఉండాలని అతడికి సూచించాం. డైట్, వ్యాయామం, చేయాల్సిన త్యాగాల గురించి వివరించాం. బుమ్రా కూడా వెంటనే తనను తాను మార్చుకున్నాడు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం ప్రారంభించాడు. జిమ్‌లో వర్క్ అవుట్లు మొదలు పెట్టాడు. అచ్చం విరాట్ కోహ్లీలానే ఫిట్‌నెస్ కోసం అంకితభావంతో కృషి చేశాడు. బుమ్రాకు బర్గర్లు, పిజ్జాలు, మిల్క్‌షేక్స్ అంటే చాలా ఇష్టం. కానీ వాటిని మరుక్షణమే వదిలేశాడు. రుచికరమైన ఆహారం కంటే.. తనకు బౌలింగే ఇష్టం అని చాటి చెప్పాడు' అని భరత్ అరుణ్ గుర్తుచేసుకున్నాడు.

టీమ్‌ఇండియా ఇటీవలే ఇంగ్లాండ్‌లో పర్యటించింది. అందులో భాగంగా అయిదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ ఆడింది. అయితే వర్క్‌లోడ్ నేపథ్యంలో బుమ్రా ఈ సిరీస్‌లో కేవలం మూడు మ్యాచ్‌లే ఆడాడు. వీటిలో 14 వికెట్లు పడగొట్టాడు. సెప్టెంబర్ 9 నుంచి యూఏఈ వేదికగా ఆసియా కప్ జరగనుంది. ఈ నేపథ్యంలో ప్రకటించిన భారత జట్టులో కూడా బుమ్రా స్థానం సంపాదించాడు.

# ఆసియా కప్ కోసం బంగ్లాదేశ్ జట్టు ప్రకటన

## సెప్టెంబరు 9 నుంచి ఆసియా కప్ సమరం

## ఇప్పటికే జట్లను ప్రకటించిన భారత్, పాక్

## తాజాగా 16 మందితో బంగ్లాదేశ్ జట్టు ఎంపిక



**హైదరాబాద్ పెన్ పవర్:** మరికొన్ని రోజుల్లో ఆసియా క్రికెట్ సమరానికి తెరలేవనుంది. టీ20 ఫార్మాట్లో జరిగే ఈ క్రికెట్ యుద్ధం సెప్టెంబరు 9 నుంచి సెప్టెంబరు 28 వరకు యూఏఈలో నిర్వహించనున్నారు. ఇప్పటికే టీమిండియా, పాకిస్థాన్ ఆసియా కప్ టోర్నీ కోసం తమ జట్లను ప్రకటించాయి. తాజాగా బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు కూడా 16 మందితో జట్టును ప్రకటించింది. లిట్టన్ దాస్ కెప్టెన్సీలో అనుభవజ్ఞులు, యువకుల కలబోతగా జట్టు ఎంపిక జరిగింది. ఆసియా కప్ టోర్నీలో ఈసారి మొత్తం 8 జట్లు పాల్గొంటుండగా... వాటిని రెండు గ్రూపులు చేశారు. గ్రూప్-ఏ లో భారత్, పాకిస్థాన్, యూఏఈ, ఒమన్ జట్లు ఉన్నాయి. బంగ్లాదేశ్ జట్టు శ్రీలంక, ఆఫ్ఘనిస్థాన్, హాంకాంగ్ జట్లతో కలిసి గ్రూప్-బి లో ఉంది.

**బంగ్లాదేశ్ జట్టు**

లిట్టన్ దాస్ (కెప్టెన్), నురుల్ హసన్ (వికెట్ కీపర్), తాంజిద్ హుస్సేన్, పర్వేజ్ ఇమాన్, తౌహీద్ హృదయ్, సైఫ్ హసన్, జకీర్ అలీ (వికెట్ కీపర్), షమీమ్ హుస్సేన్, రిషాద్ హుస్సేన్, నసూమ్ అహ్మద్, ముస్తాఫిజూర్ రెహ్మాన్, తాంజిమ్ సకిబ్, మెహదీ హసన్, తస్కిన్ అహ్మద్, షోరిఫుల్ ఇస్లామ్, సైపుద్దీన్.

# సచిన్ మాట విని తప్పు చేశా.. ఇప్పటికీ బాధపడతా: ద్రవిడ్





**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెట్ చరిత్రలో 'ది వాల్'గా పేరుగాంచిన రాహుల్ ద్రవిడ్, తన కెరీర్‌కు సంబంధించి ఒక ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నాడు. తాను చేసిన ఒకే ఒక పెద్ద తప్పు, మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ సలహాను పాటించడమేనని, ఆ నిర్ణయం పట్ల ఇప్పటికీ విచారం ఉందని తెలిపాడు. మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌తో జరిగిన ఒక ఇంటర్వ్యూలో ద్రవిడ్ ఈ చేదు జ్ఞాపకాన్ని గుర్తుచేసుకున్నాడు.

**అసలేం జరిగిందంటే..?**

2011లో భారత జట్టు ఇంగ్లండ్‌లో పర్యటించింది. ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగిన టెస్టు మ్యాచ్‌లో ఇంగ్లండ్ బౌలర్ జేమ్స్ అండర్సన్ బౌలింగ్‌లో ద్రవిడ్ బ్యాటింగ్ చేస్తున్నాడు. ఒక బంతికి అంపైర్ సైమన్ టఫెల్ అతడిని క్యాచ్ ఔట్‌గా ప్రకటించారు. అయితే, బంతి తన బ్యాట్‌కు తగిలినట్లు తనకు అనిపించలేదని ద్రవిడ్ తెలిపాడు. "నేను బంతిని డ్రైవ్ చేసినప్పుడు 'టక్' అని ఒక శబ్దం వచ్చింది. కానీ నా బ్యాట్‌కు బంతి తగిలిన ఫీలింగ్ అస్సలు లేదు. కొన్నిసార్లు బ్యాట్స్‌మెన్‌కు ఆ విషయం స్పష్టంగా తెలుస్తుంది" అని ద్రవిడ్ వివరించాడు. అంపైర్ నిర్ణయంపై సందేహంతో నాన్-స్ట్రైకర్ ఎండ్‌లో ఉన్న సచిన్ వద్దకు వెళ్లి చర్చించాడు. "బంతి నా బ్యాట్‌కు తగలలేదని నేను సచిన్‌తో చెప్పాను. కానీ సచిన్, 'రాహుల్, చాలా పెద్ద శబ్దం వచ్చింది యార్. కచ్చితంగా నువ్వు దాన్ని బాదేశావ్' అని అన్నాడు. అతను అలా చెప్పడంతో బహుశా నాకే పొరపాటుగా అనిపించిందేమో అనుకుని రివ్యూ తీసుకోకుండా పెవిలియన్ వైపు నడిచాను" అని ద్రవిడ్ ఆనాటి సంభాషణను గుర్తుచేసుకున్నాడు.

**రీప్లేలో తేలిన నిజం**

డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్లి రీప్లే చూశాక ద్రవిడ్‌కు అసలు విషయం తెలిసింది. బంతి బ్యాట్‌కు కొద్ది దూరంలో వెళ్లిందని, బ్యాట్ అతని షూలేస్‌కు తగలడం వల్ల ఆ శబ్దం వచ్చిందని స్పష్టమైంది. అప్పటికే ఐదుసార్లు 'ఐసీసీ అంపైర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు గెలిచిన సైమన్ టఫెల్ లాంటి గొప్ప అంపైర్ నిర్ణయాన్ని సవాలు చేయడం కూడా అప్పట్లో అంత తేలిక కాదని ద్రవిడ్ పేర్కొన్నాడు. కాగా, ఎంఎస్ ధోనీ కెప్టెన్సీలో జరిగిన ఆ సిరీస్‌ను భారత్ 4-0 తేడాతో ఘోరంగా ఓడిపోయింది. అయితే, ఆ సిరీస్‌లో ద్రవిడ్ అద్భుతంగా రాణించాడు. నాలుగు టెస్టుల్లో మూడు సెంచరీలతో 461 పరుగులు చేసి భారత జట్టులో టాప్ స్కోరర్‌గా నిలిచాడు.

# వార్-2 ఎఫెక్ట్.. ఇక అవి ఆపేయాల్సిందే

రెబా మోనికా జాన్ యొక్క ఫ్యాషన్ అలలు సృష్టిస్తోంది





జూనియర్ ఎన్టీఆర్ బాలీవుడ్ డెబ్యూ మూవీ 'వార్-2' అతడికి ఉత్తరాదిన మంచి ఫాలోయింగ్ తెచ్చి పెడుతుందని, మార్కెట్‌ను విస్తరిస్తుందని ఎన్నో ఆశలు పెట్టుకున్నారు అభిమానులు. కానీ ఆ చిత్రం బాక్సాఫీస్ దగ్గర దారుణంగా బోల్తా కొట్టింది. ఎన్టీఆర్‌కు తిరుగులేని ఫాలోయింగ్ ఉన్న తెలుగు రాష్ట్రాల్లో కూడా ఈ సినిమా ప్రభావం చూపలేకపోయింది. హిందీలో హృతిక్ స్టార్ పవర్ వల్ల ఓ మోస్తరుగా ఆడింది. ఇంకా థియేటర్లలో ఉన్నప్పటికీ.. ఈ సినిమా ఫైనల్ రిజల్ట్ డిజాస్టర్ అనడంలో సందేహాలేమీ లేవు. ఓ భారీ, క్రేజీ ప్రాజెక్టుతో బాలీవుడ్లోకి తారక్ ఇవ్వాలనుకోవడం మంచి ఆలోచనే. యశ్ రాజ్ ఫిలిమ్స్, అయాన్ ముఖర్జీ, హృతిక్ రోషన్.. ఈ కాంబినేషన్ సూపరే. కానీ తారక్ ఎంచుకున్న జానర్, టైమింగ్ పెద్ద మైనస్ అయ్యాయి. యశ్ రాజ్ ఫిలిమ్స్ బేనర్ అంటే స్పై థ్రిల్లర్లకు కేరాఫ్ అడ్రస్. వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్.. అంటూ ఒక కేటగిరీ పెట్టి మరీ వాళ్లు ఈ జానర్లో సినిమాలు తీస్తున్నారు. ఐతే ఏక్ థా టైగర్, వార్, పఠాన్ సినిమాల వరకు బండి బాగానే నడిచింది. ప్రేక్షకులు ఈ భారీ యాక్షన్ సినిమాలను బాగా ఆదరించారు. కానీ మొదట్లో కొత్తగా, ఎగ్జైటింగ్‌గా ఉన్నది ఏదైనా తర్వాత మొహం మొత్తడం మామూలే. కథలు మార్చకుండా ఇటు అటు తిప్పి భారీ యాక్షన్ జోడించి సినిమాలు తీస్తుండడంతో జనాలకు చిరాకు వచ్చేసింది. టైగర్-3 సినిమాను అలాగే తిరస్కరించారు. పాకిస్థాన్ నుంచి ఇండియాకు ముప్పు వాటిల్లడం.. హీరో రంగంలోకి దిగి శత్రు దేశం మిషన్‌ను భగ్నం చేయడం.. ఇలాంటి కథలు బాలీవుడ్లో లెక్కకు మిక్కిలి తెరకెక్కాయి. ఓవైపు యశ్ రాజ్ వాళ్లు, ఇంకోవైపు వేరే నిర్మాణ సంస్థలు ఇవే కథలు తీసి తీసి జనాలకు మొహం మొత్తేలా చేశారు. గత ఏడాది బడేమియా చోటేమియా, ఫైటర్ లాంటి సినిమాలు కూడా జనాల తిరస్కారానికి గురయ్యాయి. ఇలాంటి టైంలో 'వార్-2' సైతం అదే అరిగిపోయిన కథతో తెరకెక్కడం, రవ్వంతైనా కొత్తదనం లేకపోవడం, ఇలాంటి భారీ యాక్షన్ ఘట్టాలు చాలా సినిమాల్లో చూసి ఉండడంతో సినిమా ప్రేక్షకులను మెప్పించలేకపోయింది. ఈ సినిమాకు వచ్చిన ఫలితం చూశాక.. ఇక యశ్ రాజ్ వాళ్లు స్పై యూనివర్స్‌ను మూసేయక తప్పేలా లేదు.

సుప్రీత వార్డ్‌రోబ్ మీకు కావాల్సినవన్నీ



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com